PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


చదవండి..... చదివించండి....
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 93, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 24 - మే - 2026 , వెల రూ.5/-

# రాష్ట్రంలో వైద్యరంగానికి రూ. 19,305 కోట్లు కేటాయించాం

## వాళ్లే అదృష్టవంతులు.. నా వరకు నేను ఆహార నియమాలు పాటిస్తాను

- ★ చిత్తూరు జిల్లా కండ్రిగలో సంజీవని కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ★ ఆహారమే ఔషధం, వంటగది ఒక ఔషధశాల అని ఉద్ఘాటన
- ★ ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ఆరోగ్య పథకం ప్రారంభం
- ★ నీటి సంరక్షణతో అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు,
- ★ పచ్చదనం పెరిగాయని వివరణ




అమరావతి: "ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, మిగతా.. 2లో


2లో

## సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం
## గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్ అని పిలుపు

- అది ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే.. ఇవిగో 11 నిదర్శనాలు
- చిత్తూరు జిల్లా కండ్రిగలో సంజీవని సభ
- వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన చంద్రబాబు
- వివేకా హత్య నుంచి అభివృద్ధిపై వేటు వరకు ప్రస్తావన

### తమిళనాడులో పదేళ్ల బాలిక హత్య..
# కఠిన శిక్షపడేలా చేస్తాం

కోయంబత్తూర్‌లో ఘటన
కిరాణా సామాన్లకు వెళ్లిన చిన్నారి కిడ్నాప్, హత్య
నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి



తమిళనాడు: తమిళనాడులోని కోయంబత్తూర్‌లో ఘోరం జరిగింది. సూలూరు ఏరియాలో కిరాణా సామాన్లు తేవడానికి వెళ్లిన మిగతా.. 2లో

### ట్రంప్‌పై ప్రతీకారం.. యుద్ధంలోకి
# 'దున్నపోతు'ను లాగిన ఇరాన్!


2లో

బంగ్లాదేశ్‌లో ట్రంప్ పోలికలతో దున్నపోతు అంటూ వైరల్
దాన్ని షేర్ చేసిన రష్యాలోని ఇరాన్ ఎంబసీ
ట్రంప్‌తో పోల్చినందుకు తిండి మానేసిందంటూ సెటైర్

# బాధ్యతగా పని చేయకపోతే ఎలా'..?

## పచ్చదనం పెంచేందుకు 2.5 కోట్ల విత్తన బంతులు

- అటవీశాఖ అధికారుల తీరుపై పవన్‌కల్యాణ్ ఆగ్రహం
- సజ్జల కుటుంబం ఆక్రమించుకున్న భూమిని వెనక్కి తీసుకొచ్చాం
- గ్రీన్ కవర్ 50 శాతం పెంచడానికి వారం రోజుల్లో ఏపీ గ్రీన్ సొసైటీ ఏర్పాటు చేయాలి



అమరావతి: 'రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ ఉండాలనే లక్ష్యంతో చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును కూడా ముందుకు తీసుకువెళ్లలేరా? మిగతా.. 2లో

### చైనా బొగ్గు గనిలో ఘోర ప్రమాదం..
# పేలుడు ధాటికి 82 మంది దుర్మరణం


2లో

షాంక్సీ ప్రావిన్స్‌లోని లూషెన్యు బొగ్గు గనిలో ప్రమాదం
కార్బన్ మోనాక్సైడ్ లీకై పేలుడు
మరికొందరు కార్మికుల పరిస్థితి విషమం
విషవాయువు అలముకోవడంతో రెస్క్యూ సవాలు
ప్రమాదంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ దిగ్భ్రాంతి


# మంత్రి లోకేశ్ గొప్ప మనసు..
# 11 నెలల చిన్నారి వైద్యానికి భరోసా

## కడప జిల్లా పర్యటనలో మంత్రి నారా లోకేశ్ మానవత్వం

అరుదైన వ్యాధితో బాధపడుతున్న 11 నెలల బాలుడికి అండ
చిన్నారి శ్రీవిష్ణు వైద్య ఖర్చులు తానే భరిస్తానని హామీ
ముద్దనూరులో మంత్రిని కలిసి గోడు వెళ్లబోసుకున్న తల్లిదండ్రులు
'నేనున్నాను' అంటూ బాలుడిని ఎత్తుకొని భరోసా ఇచ్చిన లోకేశ్



అమరావతి: వైఎస్ఆర్ కడప జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేశ్ తన మిగతా.. 2లో



# మహానాడు పండుగలా జరపాలి.. అందరం కలిసికట్టుగా పనిచేయాలి

- ఈ నెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు
- క్లస్టర్ల స్థాయిలో వర్చువల్‌గా హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహణ
- 'స్త్రీ శక్తి మహానాడు' థీమ్‌తో కార్యక్రమాలు
- పార్టీ శ్రేణులను ఏకం చేసి, స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని లోకేశ్ పిలుపు
- మహానాడు విజయవంతానికి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం

అమరావతి: తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడును ఈసారి క్లస్టర్ల స్థాయిలో ఒక పండుగ వాతావరణంలో, కలిసికట్టుగా మిగతా.. 2లో

# ఒకవైపు ధరల వాత.. మరోవైపు కొరత భయాలు..?

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రకటించిన ఇండియన్ ఆయిల్


2లో

కొన్ని రిటైల్ ఔట్‌లెట్లలోని సమస్యలు తాత్కాలికమేనని వెల్లడి
పంటల సీజన్, ప్రైవేట్ బంకుల నుంచి కస్టమర్లు మారడమే డిమాండ్‌కు కారణమని వివరణ
నేడు మళ్లీ పెరిగిన ఇంధన ధరలు
అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదలే పెంపునకు కారణమని వెల్లడి




## రానున్న నాలుగు రోజులు అప్రమత్తంగా ఉండాలి

వడదెబ్బతో 34 మంది మృతి
తెలంగాణలో కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాలులు
వడదెబ్బ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 34 మంది మృతి
కుమ్రం భీం జిల్లాలో రికార్డు స్థాయిలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
18 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం భానుడి భగభగలతో అగ్నిగుండంలా మారుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో నిప్పుల వర్షం కురుస్తుండగా, మిగతా.. 2లో

# తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ

## యాదగిరిగుట్ట టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఉన్నతంగా తీర్చిదిద్దే సంకల్పంలో భాగంగా ఈ ప్రాజెక్టులకు శ్రీకారం

- ★ రూ. 99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు ఈ సందర్భంగా శంకుస్థాపనలు
- ★ రూ. 43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం
- ★ హోమాలు, యాగాలు నిర్వహించడానికి ప్రత్యేక శాలలతో పాటు ఒక గోశాలను కూడా ఏర్పాటు
- ★ వేద పాఠశాలకు భూమిపూజతో పాటు రూ. 43.12 కోట్లతో డార్మిటరీ హోమ్స్, దీక్షాపరుల సదనం నిర్మాణం



హైదరాబాద్: ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి దివ్య సమక్షంలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో మిగతా.. 2లో


2లో

## 'హైదరాబాద్ నగర పోలీస్' మరో చారిత్రాత్మక ముందడుగు

- ఏఐ కాప్ రైటర్... యాప్ ను ఆవిష్కరించిన సజ్జనార్
- అందుబాటులోకి కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ యాప్
- 10కి పైగా భారతీయ భాషలను గుర్తించే సామర్థ్యం

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

ఆదివారం - 24- మే - 2026

# ఇందిరమ్మ చీరలు అందని ద్రాక్షేనా...

**– 36 వ డివిజన్ లో అధికార పార్టీ మాజీ కౌన్సిలర్ నిర్వాకం – ఆ డివిజన్ లో అడుగు అడుగున మహిళలకు అన్యాయమే. ఇందిరమ్మ రాజ్యంలో న్యాయం జరిగేనా...– అభివృద్ధి ప్రధాత మంత్రి కే మచ్చ తెస్తున్న వైనం – పంపిణీ లో నిర్లక్ష్యం చేస్తున్న కమీషనర్, మెప్మా, కార్పొరేషన్ అధికారులే అనే అనుమానం...**



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల అన్ని డివిజన్లలో ఇందిరమ్మ చీరలను మహిళలకు సజావుగా పంపిణీ జరిగింది . అయితే ఖమ్మం గాంధీ చౌక్ ప్రాంతంలో గల 36 వ డివిజన్ లో మాత్రం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయకుండా రోజుల తరబడి జాప్యం చేస్తున్నారు. ఈ తీరును పరిశీలిస్తే ఇందిరమ్మ చీరలు అందని ద్రాక్షేనా అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఇందులో ఆ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ను కాదు అని అధికార పార్టీ కి చెందిన మాజీ కౌన్సిలర్ నిర్వాకం తో పలు చోట్ల తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. మహిళలకు అడుగు అడుగున అన్యాయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇందిరమ్మ రాజ్యంలో ఆ మహిళలకు న్యాయం జరిగేనా అనే అనుమానం కలగమానదు. నలభై ఏళ్ల అభివృద్ధి ప్రధాత గా అని చెప్పుతున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఇలాంటి నాయకుల మధ్య సఖ్యత లేకపోవడం వల్ల మచ్చ తెస్తున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. పేరుకే పవర్ చుట్టే రాజకీయం నడుస్తోంది అని చెప్పక తప్పదు. కానీ క్రింది స్థాయిలో మాత్రం ఆ మాజీ కౌన్సిలర్ ప్రమేయంతోనే ఖమ్మం నగర పాలక సంస్థ కు చెందిన కమిషనర్,మెప్మా, నగర పాలక సంస్థ అధికారుల తీరు పట్ల ప్రజల్లో తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. అయితే ఈ చీరలను అదే ప్రాంతంలో గల ఓ క్లబ్ లోని గోడౌన్ లో మూలాన మూలుగుతూ ప్లాస్టిక్ బస్తాలలో ఉచ్చి నిల్వ చేస్తున్నారు. ఇన్ని రోజులు గడుస్తున్నా ఇప్పటికీ వరకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేద్దాం అనే అలోచన రాక పోవడం శోచనీయం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, మంత్రి సైతం స్పందించి డివిజన్ లో జరుగుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఇందిరమ్మ చీరల పంపిణి కి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

# తుమ్మలపల్లి పగడేరు వాగుపై కల్వర్టు పనులు అడ్డుకుంటే సహించేది లేదు

**: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బి చంద్రావతి**




ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, వైరా అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి పనులను అడ్డుకోవడం దారుణమని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బి చంద్రావతి తీవ్రంగా హెచ్చరించారు.కొణిజర్ల మండల కేంద్రం నుండి తుమ్మలపల్లి వయా ధనబండ గ్రామానికి వెళ్లే రహదారిపై పగడేరు వాగుపై మంజూరైన కల్వర్టు నిర్మాణ పనులను కొందరు కావాలనే అడ్డుకోవడం రాజకీయ స్వార్థానికి నిదర్శనమని ఆమె విమర్శించారు.రైతులు, కూలీలు, విద్యార్థులు, గ్రామ ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో అభివృద్ధి పనులను అడ్డుకోవడం సిగ్గుచేటని ఆమె పేర్కొన్నారు. వర్షాకాలం ముందు కల్వర్టు పనులు పూర్తికాకపోతే ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆమె హెచ్చరించారు.అభివృద్ధిని అడ్డుకోవడం కాదు, అభివృద్ధిలో పోటీ పడాలి అని హితవు పలికారు. ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే ప్రజలే గుణపాఠం చెప్తారు అని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు రాజకీయ ఒత్తిళ్లకు లోను కాకుండా కల్వర్టు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డా. బి చంద్రావతి డిమాండ్ చేశారు.



# కోనంపేట వైఎస్ఆర్ సిపి నాయకుడు చీలేకంపల్లి వెంకట్రామి రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

**వెంకట్రామిరెడ్డి కుటుంభ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



లక్కిరెడ్డిపల్లి నేటి శుభోదయ దినపత్రిక మే,23: లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామ వైఎస్ఆర్ సిపి నాయకుడు, నల్లగుట్టపల్లె ఎంపిటిసి సూరం నాగభూషణమ్మ సోదరుడు చీలేకంపల్లి వెంకట్రామిరెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. కుటుంభాన్ని శనివారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. వెంకట్రామి రెడ్డి మృతిపట్ల సంతాపం తెలిపి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. వెంకట్రామి రెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటామన్నారు.లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, రామాపురం జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, సూరం వెంకట సుబ్బారెడ్డి, మల్ రెడ్డి శ్రీధర్ రెడ్డి, కనపర్తి చెన్నారెడ్డి, పూలుకుంట జనార్దన్ రెడ్డి,మల్లూరు దేవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎండవేడిమి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎండలు రోజురోజుకు మరింత తీవ్రమవు తున్నందున అప్రమత్తంగా ఉండాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రజలను కోరారు. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండి పోతుండడంతో వడదెబ్బ తగిలి పలువురు ప్రాణాలు కోల్పోయిన దృష్ట్యా అత్య వసరమయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ఒక ప్రకటనలో ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సూర్యుడి ప్రతాపం రేపటి నుంచి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం పేర్కొనడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేస్తూ చిన్నపిల్లలు, వృద్ధులు తగు జాగ్రత్తలు పాటిస్తూ మంచినీళ్లు, మజ్జిగ ఎక్కువ తీసుకోవాలని సూచించారు.ప్రయాణీకులు, కార్మికులు, కర్షకులు,చిరు వ్యాపారులు మరింత జాగ్రత్తగా ఉండాలని, వడదెబ్బ తగిలినట్టయితే వెంటనే సమీపాన ఉన్న ఆస్పత్రికి వెళ్లి వైద్య సాయం పొందాలని ఎంపీ వద్దిరాజు సలహానిచ్చారు.

# పల్లె పల్లె అభివృద్ధి బాట మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచన మేరకు



లక్కిరెడ్డిపల్లి నేటి శుభోదయ దినపత్రిక మే,23:లక్కిరెడ్డిపల్లి మండలం గ్రామాలలో, పల్లె పల్లె అభివృద్ధి దిశగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం అభివృద్ధికై దిన్నెపాడు గ్రామంలో బెస్తపల్లి, హరిజనవాడకు ఈదురుగాలు వల్ల పోల్స్ వంగిపోవడంతో, నూతన కరెంటు పోల్స్ నిర్మించడం జరిగింది. దిన్నెపాడు గ్రామం ఇంచార్జ్ ఓబులేసు మాట్లాడుతూ కొంతకాలంగా, పల్లెల్లో, కరెంటు తీగలు, కిందికి వంగిపోవడంతో, ఈదురు గాలులతో, కరెంటు పోల్స్, వంగిపోయి, విద్యుత్ రాకపోకలు ఆగిపోవడంతో, ఇలా ఎన్నో సమస్యలు రావడంతో, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి, నూతన విద్యుత్ పోల్స్, వేయడం జరిగింది. పేద ప్రజలకు ఎప్పుడు, తెలుగుదేశం ప్రభుత్వం పేదల ప్రభుత్వమని కోరారు.ఈ కార్యక్రమంలో బెస్తపల్లి హరిజనవాడ ప్రజలు మంత్రి రాంప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్” కార్యక్రమానికి శ్రీకారం

**పజలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో “ఆపరేషన్ క్లీన్ స్వీప్” మంత్రి నారాయణ**



విజయవాడ, మే 23 (నేటి శుభోదయ):– రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, డంప్‌యార్డ్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మున్సిపల్ వ్యవహారాల శాఖ నాలుగు వారాల ప్రత్యేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలోని సాంబమూర్తి రోడ్డులో గల కూర్మయ్య బ్రిడ్జి వద్ద నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రారంభ కార్యక్రమాన్ని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కే. పట్టాభిరామ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి.లక్ష్మీశ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ బి. అనిల్ కుమార్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఆపరేషన్ క్లీన్ స్వీప్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ జి.సమరం లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి వారంలో రోడ్లు, పబ్లిక్ ప్రదేశాల శుభ్రత చేపడతారన్నారు. రెండో వారంలో ప్రజల భాగస్వామ్యంతో కాలువల క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడో వారంలో ఇళ్ళు, కమర్షియల్ సంస్థల వద్ద చెత్త వర్గీకరణ (సెగ్రిగేషన్)పై అవగాహన కల్పిస్తారు. నాలుగో వారంలో పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 అక్టోబర్ 2 న మచిలీపట్నంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ప్రతి మూడో శనివారం ఒక జిల్లాను సందర్శిస్తూ ముఖ్యమంత్రి స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో వదిలేసిన సుమారు 153 లక్షల టన్నుల లెగసీ వ్యర్థాలలో, గ్రౌండ్ పైన ఉన్న 85 లక్షల టన్నుల చెత్తను అధికారులు రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 2025 అక్టోబర్ 2 నాటికి ఏడాదిలోనే తొలగించారు. మిగిలిన భూగర్భ చెత్తను కూడా వచ్చే జూన్ చివరి నాటికి పూర్తిగా క్లియర్ చేసే దిశగా వేగంగా పనులు కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో చెత్తను విద్యుత్‌గా మార్చే “వేస్ట్ టు ఎనర్జీ” ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రస్తుతం విశాఖపట్టణం, గుంటూరు ప్రాంతాల్లో ప్లాంట్లు పనిచేస్తుండగా, మరో ఆరు ప్లాంట్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఇవి రాబోయే రెండేళ్లలో పూర్తై చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేయనున్నాయన్నారు. అలాగే ప్లాంట్లు లేని మిగిలిన 123 మున్సిపాలిటీల్లో చెత్తను ఎప్పటికప్పుడు ప్రాసెస్ చేసే విధంగా టెండర్లు పిలిచారన్నారు. వచ్చే నెల జూన్ చివరి నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు తెలిపారన్నారు. రాష్ట్రంలో భవిష్యత్తులో డంప్‌యార్డ్స్ లేకుండా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పట్టాభిరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర ఉద్యమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగా అమలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రతలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఎనిమిది వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, 107 వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు. డోర్ టు డోర్ చెత్త సేకరణను సమర్థవంతంగా అమలు చేస్తూ, 2000 ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచుతున్నామని పేర్కొన్నారు. గత సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో రాష్ట్రానికి ఐదు అవార్డులు లభించాయని, ఈసారి మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సూపర్ లీగ్‌లో స్థానం సంపాదించుకోవడం సంతోషకరమని పేర్కొంటూ, స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనకు అందరూ సమిష్టిగా పనిచేస్తున్నారని తెలిపారు. సురేష్ కుమార్ మాట్లాడుతూ విజయవాడలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో నగర పరిశుభ్రత కేవలం పారిశుధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విజయవాడలో 3600 మంది శానిటేషన్ సిబ్బంది ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని, వారికి ప్రజలు సహకరించాలని కోరారు. చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా డస్ట...

# బూరుగుపూడి ఆలయం వద్ద భక్తులకు, చెరువులో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ వితరణ..!!

**– చింతల కోమలి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో కరక చెరువు వద్ద ఏశీడలో పని చేస్తున్న ఉపాధి కార్మికులకు శనివారం చల్లని మజ్జిగ వితరణ చేసారు. బీజేపీ సీనియర్ నాయుకులు, నియోజకవర్గ మాజీ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలు జరినట్లు చింతల కోమలి తెలియజేశారు. ఏండాలు తీవ్రతను తట్టుకోలేకపోతున్నామని, తమ కుటుంబం కోసం పనులు చేసుకొంటున్న మాకు చల్లని మజ్జిగ పంపించిన వీరన్న చౌదరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా స్థానిక రామాలయం వద్ద మజ్జిగ వితరణ చింతల కోమలి సారధ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిర్మాణ వ్యర్థాల నిర్వహణపై బిల్డర్లతో అవగాహన సమావేశం

విజయవాడ, మే 23 (నేటి శుభోదయ):– విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, చీఫ్ సిటీ ప్లానర్ పర్యవేక్షణలో పరిధిలోని నిర్మాణ సంస్థలు, బిల్డర్లు, కాంట్రాక్టర్లతో భావన వ్యర్థాల (సి డి వ్యర్థాలు) నిర్వహణపై అవగాహన సమావేశాన్ని అసిస్టెంట్ సిటీ ప్లానర్--3 పి. మోహన్ బాబు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో నిర్మాణ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం ప్రతి నిర్మాణ సంస్థ, బిల్డర్ బాధ్యత అని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ గుర్తించిన అధికారిక రవాణా సంస్థల ద్వారానే నిర్మాణ వ్యర్థాలను తరలించి, అజిత్ సింగ్ నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సి డి ప్లాంట్‌కు మాత్రమే పంపించాలని సూచించారు.అలాగే నిర్మాణ ప్రదేశాలలో తప్పనిసరిగా అనుమతించిన బిల్డింగ్ ప్లాన్ ప్రదర్శించడంతో పాటు, దుమ్ము, కాలుష్యం మరియు వేడి ప్రభావాన్ని తగ్గించేందుకు గ్రీన్ సేఫ్టీ మ్యాట్స్ ఏర్పాటు చేయాలని, కార్మికులకు తాగునీటి సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని, పరిసర రహదారులు మరియు ప్రజా ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్మాణ కార్యకలాపాలు నిర్వహించాలని తెలిపారు.విజయవాడ నగరపాలక సంస్థ “సూపర్ స్వచ్ఛ” లక్ష్య సాధనలో భాగంగా నగర పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తోందని, అందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో సంబంధిత బిల్డింగ్ అధికారుల (బిఓ), ఇన్‌చార్జ్ సిబ్బంది, అధికారిక సి డి వ్యర్థాల రవాణా కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# తూర్పు లో ఇళ్ళ పట్టాల మంజూరు సర్వే చేయిస్తున్నాం

**సర్వేకు అధికారులు వచ్చినప్పుడు స్థల యజమానులు సహకరించాలి: ఎమ్మెల్యే గద్దె**




విజయవాడ, మే 23 (నేటి శుభోదయ):– తూర్పు లోని ప్రభుత్వ, కొండ ప్రాంతాల్లోని స్థల యజమానులకు పూర్తి హక్కులతో ఇంటి పట్టాలను మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు ఆదేశాల మేరకు సర్వే చేయిస్తున్నామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. సర్వే కోసం ఇంటికి వచ్చిన అధికారులకు స్థల యజమానులు అవసరమైన అన్ని పత్రాలను అందించి సహకరించాల్సిందిగా ఆయన కోరారు. పటమట అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దెను సీపీఐకి చెందిన మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, నగర కార్యవర్గ సభ్యుడు అప్పరబోతు రాము, ఎం.సాయికుమార్‌లు శనివారం కలిశారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడ నగరంలోని కొండ, అక్రమిత ప్రాంతాల్లోని వారికి ఇళ్ళ పట్టాల మంజూరు కోసం అధికారిక సర్వే పనులను ఈ నెల 3వ తేది నుంచి ప్రారంభించామని చెప్పారు. గుణదల, మొగల్రాజపురం కొండ, పటమట ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల ఆక్రమిత ప్రాంతాల్లో ఈ సర్వే జరుగుతోందని చెప్పారు. ప్రభుత్వ అధికారులు సర్వే కోసం వచ్చినప్పుడు వారు అడిగిన అన్ని పత్రాలను స్థల యజమానులు అందచేసి అధికారులకు సహకరించాల్సిందిగా చెప్పారు. అధికారులు, ప్రజలకు తమ కూటమి పార్టీ నాయకులు అనుసంధానంగా ఉంటున్నారని, కనుక స్థల యజమానులందరూ కూటమి నాయకులను సంప్రదించి ప్రభుత్వ అధికారుల సర్వేకు వచ్చే సమయాన్ని తెలుసుకొని వారికి కావాల్సిన పత్రాల జిరాక్సులను సిద్ధం చేసుకోవాల్సిందిగా చెప్పారు. అందువల్ల సీపీఐ నాయకులు కూడా ప్రభుత్వ ఆక్రమిత స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి ప్రభుత్వ అధికారులు వచ్చినప్పుడు సహకరించాలని గద్దె సూచించారు. కొండ ప్రాంతాల్లోని వారికి కూడా పూర్తి హక్కులతో ఇంటి పట్టాలను తమ ప్రభుత్వం మంజూరు చేస్తోందని గద్దె చెప్పారు.

# నియోజకవర్గంలోని ప్రధాన డ్రైయిన్లను ఏడాదిలోగా పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే గద్దె




విజయవాడ, మే 23 (నేటి శుభోదయ):– తూర్పులోని ప్రధాన డ్రైయిన్ల ను గుంటతిప్ప, పుల్లేటికట్ట డ్రైయిన్ల నిర్మాణ పనులను ఏడాదిలో పూర్తి చేస్తామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శనివారం ఉదయం 3వ డివిజన్‌లో కరెన్సీ నగర్ బాయిన బాబ్జీ రోడ్డులోని వివేకానంద పార్కును 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ విజయవాడ నగరం సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని, అందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. అందుకు ప్రత్యేకంగా డీపీఆర్‌లు కూడా సిద్ధం చేస్తున్నామని, ఆ డీపీఆర్‌లను బట్టి నిర్మాణాలు చేపట్టానికి 2 వేల కోట్లు అయినా మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కరెన్సీ నగర్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి పూర్తిస్థాయిలో తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సంవత్సర కాలంలో ఈ ప్రాంతంలో గుంటతిప్ప, పుల్లేటికట్ట డ్రైయిన్లతో పాటుగా చిన్నపాటి డ్రైయిన్ల నిర్మాణాలను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న కృషికి అందరం మద్దతుగా నిలబడాలని కోరారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎలాంటి మనస్తత్వం కలిగిన వ్యక్తి అనేది ఆయన తల్లి, చెల్లితో పాటుగా ఆయన అనుచరులు బహిరంగంగా చెబుతున్నారని అన్నారు. వైఎస్సార్‌సీపీ పార్టీ అంటేనే గొడ్డలి పార్టీ అని జగనే స్వయంగా చెబుతున్నారని, మావిగన్ అంటే మెంటల్ మావిగన్ అని ప్రజలు అంటున్నారన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసి పిల్లలను తల్లిదండ్రులు చదివిస్తున్నారని చెప్పారు. తన రాజకీయ భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రజలు, యువత భవిష్యత్తును నాశనం చేయాలని జగన్ చూడటం సరికాదని గద్దె అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గద్దె రమేష్, తాడి బాబూరావు, ముమ్మనేని ప్రసాద్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, దాడి సుబ్బారావు, దేవినేని అపర్ణ, గొల్లపల్లి నారాయణరావు, యలమంచిలి యలమందరావు, వి.కృష్ణప్రసాద్, ఎం.భార్గవ్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, బొప్పన మోహన్‌రావు, రాగాని సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోస్ట్ కార్డ్స్ ఉద్యమ కార్యక్రమం



విజయవాడ, మే 23 (నేటి శుభోదయ):– మొగల్రాజపురం లోని మెట్రో వద్ద శనివారం నవజీవన్ బాల భవన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా “పోస్ట్ కార్డ్స్ ఉద్యమం” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ పొగాకు ఆరోగ్యానికి అత్యంత హానికరమని. పొగాకు వినియోగం వలన శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, గుండెజబ్బులు వంటి అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయని, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నవజీవన్ సంస్థ వినూత్నంగా నిర్వహిస్తున్న “పోస్ట్ కార్డ్స్ క్యాంపెయిన్” అభినందనీయమని.ఈ “పోస్ట్ కార్డ్స్ క్యాంపెయిన్” ద్వారా పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించడం, పిల్లలు, యువతను వ్యసనాల నుండి రక్షించడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రజలను భాగస్వాములను చేయడం ప్రభుత్వంతో పాటు ఇటువంటి సేవా సంస్థలు ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు.పొగాకు నియంత్రణ ప్రజారోగ్య పరిరక్షణలో సామూహిక బాధ్యత ఎంతో ముఖ్యమని, ఈ కార్యక్రమాలు బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థలు, ఆర్టీసీ బస్ స్టాండ్లు కమ్యూనిటీ ప్రాంతాల్లో వాలంటీర్లు, విద్యార్థులు, సాధారణ ప్రజల భాగస్వామ్యంతో కొనసాగుతున్నాయని ఉమా తెలిపారు.ఈ కార్యక్రమంలో రిలయన్స్ స్మార్ట్ అసిస్టెంట్ మేనేజర్ మహేష్ , నవజీవన్ జోనల్ కోఆర్డినేటర్స్ ఎస్‌కే నజ్మా జె. జ్యోతి చంద్రిక, వినియోగదారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని పొగాకు వ్యతిరేక సందేశాలను పోస్ట్ కార్డుల ద్వారా తెలియజేశారు.

# జగన్ హయాంలో ప్రతి వ్యవస్థ, ప్రతి రంగం, ప్రతి ప్రాంతం పైనా గొడ్డలివేటు

**– జగన్ బాధితుడు కాదు, నేర చరిత్ర కలిగిన నిందితుడు – రాష్ట్రంలో ఫ్యాక్షన్, నేరమయ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబమే – పులివెందులలో రాజారెడ్డి అకృత్యాలపై త్వరలోనే పుస్తకం– మంచోడినంటూ జగన్ సెల్ఫ్ సర్టిఫికెట్లు ఇచ్చుకుంటున్నాడు –తండ్రిని ముద్దాయిని చేసిన వారికి పదవులిచ్చి జగన్ సత్కరించారు. వైఎస్ ఫ్యామ్లీ చరిత్రను యువత తెలుసుకోవాలి, వాస్తవాలు గుర్తించాలి – పొక్లెయిన్లతో నాడు కూల్చివేతలు, నేడు నిర్మాణాలు– తన క్రిమినల్ చర్యలను కప్పిపుచ్చుకునేందుకే శాంతిదూతలా జగన్ నటిస్తున్నాడు – ఉమ్మడి ప్రెస్ కాన్ఫరెన్సులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, బీజేపీ ఎంపీ సీఎం రమేష్**

అమరావతి, నేటి శుభోదయ ::: జగన్ ఎన్నటికీ బాధితుడు కాదని ఆయనో నిందితుడని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర ఆరోపణలు చేశారు. తాను మంచోడినని చెప్పుకుంటూ జగన్ మోహన్ రెడ్డి సెల్ఫ్ సర్టిఫికెట్లు ఇచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. శనివారం విజయవాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌసులో అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తో కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరిద్దరూ ఇటీవల జగన్ చేసిన కామెంట్లపై విరుచుకుపడ్డారు. పులివెందులలో రాజారెడ్డి చేసిన అకృత్యాల్లో కొన్నింటిని వివరించారు. రాజారెడ్డి చేసిన అకృత్యాలు నేటి తరానికి అర్థమయ్యే విధంగా ఓ పుస్తకాన్ని వేసే ఆలోచనలో ఉన్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ " జగన్ బెంగళూరు ప్యాలెస్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినప్పుడల్లా సరికొత్త, వింత వాదనలను తెరపైకి తెస్తుంటారు. గతంలో తనను సన్మానించాలని కోరిన జగన్, నిన్నటికి నిన్న ప్రెస్ మీట్ పెట్టి తనకంటే ఉత్తముడు, మంచోడు లోకంలోనే లేడంటూ సొంతంగా 'సెల్ఫ్ సర్టిఫికేట్' ఇచ్చుకున్నారు. సొంత బాబాయ్ వై.ఎస్. వివేకాపై గొడ్డలిపోటు వేసి గుండెపోటుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన జగన్ చరిత్ర అందరికీ తెలిసిందే. వివేకా హత్య కేసులో ఏం జరిగిందో ఇవాళ నిక్కరు వేసుకునే చిన్న పిల్లాడిని అడిగినా స్పష్టంగా చెబుతాడు. అలాంటి సున్నితమైన అంశాల్లో కూడా జగన్ పచ్చి అబద్దాలు ఆడుతూ పబ్బం గడుపుకుంటున్నారు."అని పయ్యావుల మండిపడ్డారు.

**– ఫ్యాక్షనిజానికి ఆద్యులు వైఎస్ కుటుంబమే**

"ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నేరమయ సంస్కృతిని ప్రవేశపెట్టింది, ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబమే. గతంలో కేవలం కొన్ని వర్గాలు, కుటుంబాలకు మాత్రమే పరిమితమైన వ్యక్తిగత కక్షలను, ఫ్యాక్షనిజాన్ని వ్యవస్థీకృతం చేసి రాజకీయాల్లోకి విస్తరింపజేసిన ఘనత జగన్ తాత రాజారెడ్డిదే. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమలో ఫ్యాక్షనిజానికి అధికారిక అండదండలు లభించాయి. నాటి ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలోని పార్నపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ వచ్చిందన్న ఒకే ఒక్క కారణంతో, ఆ గ్రామానికి చెందిన టీడీపీ నాయకుల ఇళ్లకు డ్రిల్లింగ్ చేసి, డైనమైట్లు పెట్టి పేల్చివేసిన భయానక చరిత్ర రాజారెడ్డిది. ఆ దారుణ ఘటనను రాయలసీమ ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదు. తమ రాజకీయ ప్రత్యర్థులపై పథకం ప్రకారం దాడులు చేయించి, అదే సమయంలో తాము వేరే ప్రాంతంలో ఉన్నట్లు కృత్రిమంగా ఎలిబీ సృష్టించుకునే సరికొత్త నేర సంస్కృతి వైఎస్ కుటుంబంతోనే రాష్ట్రంలో ఆరంభమైంది. లింగాల మండలంలో టీడీపీకి చెందిన ముగ్గురు ముఖ్య నాయకులను తీవ్రంగా భయభ్రాంతులకు గురి చేశారు. ఇలాంటి అకృత్యాలు పులివెందుల నియోజకవర్గంలో పదుల సంఖ్యలో జరిగాయి. రాజారెడ్డి కాలం నుంచి పులివెందులలో సాగిన ఈ అరాచకాలు, హత్య రాజకీయాలపై త్వరలోనే సమగ్ర ఆధారాలతో కూడిన ఒక పుస్తకాన్ని తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం."అని మంత్రి పయ్యావుల ప్రకటించారు.

**– నాడు విధ్వంసం, నేడు నిర్మాణం**

"ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని రూపు మాపారు. శాంతిభద్రతలు అదుపులోకి వచ్చాయి. వైఎస్ కుటుంబం మొదలుపెట్టిన ఫ్యాక్షన్ ముఠా సంస్కృతిని నియంత్రించడానికి 30 ఏళ్లు పట్టింది. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి వ్యవస్థ, ప్రతి రంగం, ప్రతి ప్రాంతం, శాంతిభద్రతలు, పరిశ్రమలు, పోలవరం, అమరావతిపైనా గొడ్డలి వేటు వేశారు. అందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గొడ్డలి పార్టీ అని పిలవాల్సి వస్తోందని విమర్శించారు. అందుకే గొడ్డలి పార్టీ నెవ్వర్ ఎగైన్ అనే ప్రజలకు పదేపదే చెబుతున్నాం. సమాజంలో ఒక తరానికి చంద్రబాబు నాయుడు ఐటీ, ఇతర రంగాల ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టిస్తే, జగన్ మాత్రం ఉన్న పరిశ్రమలను తరిమేసి యువత భవిష్యత్తును అంధకారం చేశారు. గత ప్రభుత్వంలో అచ్చెన్నాయుడు అరెస్ట్ నుంచి చంద్రబాబు అరెస్ట్ వరకు కేవలం రాష్ట్రంలో భయోత్పాతాన్ని సృష్టించేందుకే జగన్ ప్రయత్నించారు. నాడు జగన్ పొక్లెయిన్లను విధ్వంసానికి వాడితే నేడు కూటమి ప్రభుత్వం అదే పొక్లెయిన్లను, బుల్ డోజర్లను రాష్ట్ర పునర్నిర్మాణానికి, అభివృద్ధికి వినియోగిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 800 పరిశ్రమలను గ్రౌండ్ చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. తద్వారా యువతకు పెద్దపీట వేయబోతున్నాం. ప్రత్యేకించి యువత వైఎస్ జగన్ గురించి వైఎస్ ఫ్యామ్లీ విధ్వంసం గురించి తెలుసుకోవాలి. విశ్లేషించాలి."అని పయ్యావుల వివరించారు.

**– తండ్రిని ముద్దాయిని చేసింది జగనే**

"వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కోర్టు కేసుల్లో ముద్దాయిగా మార్చింది స్వయంగా జగన్ మోహన్ రెడ్డే, ఈ నిజాన్ని ఉండవల్లి అరుణ్ కుమార్ సైతం బహిరంగంగానే వెల్లడించారు. ఆనాడు కోర్టులో వైఎస్సార్‌ను ముద్దాయిగా చేర్చిన లాయర్ పొన్నవోలు సుధాకర్ రెడ్డికి జగన్ తన ప్రభుత్వంలో అడిషనల్ అడ్వకేట్ జనరల్ వంటి ఉన్నత పదవి ఇచ్చి గౌరవించారు. గతంలో వైఎస్సార్ మరణం వెనుక రిలయన్స్ సంస్థ హస్తం ఉందని నానా యాగి చేశారు. ఆ తర్వాత అదే సంస్థకు చెందిన వ్యక్తికి వైఎస్సార్సీపీ తరఫున రాజ్యసభ పదవి ఎలా ఇచ్చారు. వైఎస్సార్ మరణించిన బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వైఎస్ మరణం వెనుక జగన్ పాత్ర ఉందని అన్నారు. దానికి జగన్ సమాధానం చెప్పగలరా..? నాడు వైఎస్సార్ పాదయాత్రలో తీవ్ర అస్వస్థతకు గురైనప్పుడు తల్లి విజయమ్మ వెళ్లి పరామర్శించారు తప్ప, జగన్ ఎందుకు వెళ్లలేదు... నాడు మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ సైతం వైఎస్ మరణంపై మొదట విచారించాల్సింది జగన్ మోహన్ రెడ్డినేనని చెప్పారు. వివేకానందరెడ్డిని చంపిందెవరో ఆయన సొంత కుమార్తె సునీతమ్మ ఇవాళ స్పష్టంగా చెబుతుంటే జగన్ ఎందుకు ఉలిక్కిపడుతున్నారు. నేరం చేయడమే నైజంగా మార్చుకున్న గొడ్డలి పార్టీ సమాజానికి తీవ్ర హానికరం."అని మంత్రి పయ్యావుల హెచ్చరించారు.

**– శాంతిదూతలా నటిస్తోన్న జగన్ : ఎంపీ సీఎం రమేష్**

ఈ విలేకరుల సమావేశంలో అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ "జగన్ మోహన్ రెడ్డి ఒక నటుడు, క్రిమినల్. జగన్ క్రిమినల్ అనే పచ్చి నిజం ప్రజల్లోకి బలంగా చొచ్చుకుపోవడంతో, ఆ నింద నుంచి తప్పించుకునేందుకు, ప్రజలను పక్కదారి పట్టించేందుకు ఇప్పుడు హఠాత్తుగా శాంతి దూత ముసుగు వేసుకుని నటిస్తున్నారు. క్రిమినల్ ముద్ర అనేది రాష్ట్రానికి మంచి పనులు చేస్తే పోతుంది కానీ, ప్రెస్ మీట్లలో కూర్చుని పచ్చి అసత్యాలు చెబితే పోదు. కరడు గట్టిన నేరస్థులకు కూడా తట్టని కుట్రలు, కుతంత్ర ఆలోచనలతో వైఎస్ కుటుంబం పులివెందులలో అరాచక సామ్రాజ్యాన్ని నిర్మించింది. జగన్ తాత రాజారెడ్డిపై నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పోలీస్ రికార్డుల్లో అధికారికంగా రౌడీ షీట్ నమోదై ఉంది. ఒక కులాన్ని అడ్డం పెట్టుకుని దొంగతనాలు చేయించి, ఒక మైనింగ్ యజమానిని దారుణంగా అంతమొందించి, ఆ గనులను అక్రమంగా దక్కించుకుని రాజారెడ్డి డబ్బు కూడగట్టుకున్నిరు. పులివెందులలో రాజారెడ్డి చేసిన అరాచకాలకు పార్నపల్లి గ్రామంలో నేటికీ సజీవ సాక్ష్యాలు ఉన్నాయి. తన స్వార్థ రాజకీయ లబ్ధి కోసం రాజారెడ్డి ఎందరినో హతమార్చారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిల మరణాలను జగన్ తన రాజకీయ ప్రయోజనాల కోసం వేర్వేరుగా చిత్రీకరిస్తున్నారు. స్వయంగా సెల్ఫ్ గోల్ వేసుకున్నారు. వివేకా హత్య కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేసి వైఎస్ భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసింది. ఈ దారుణ హత్య వెనుక జగన్ మోహన్ రెడ్డి హస్తం ఉందా లేదా అనే అంశంపై రాష్ట్రంలో ఓపెన్ పోల్ పెట్టాలి. ఒకవేళ ఆ పోల్‌లో జగన్‌కు ఎటువంటి సంబంధం లేదని తేలితే రాజకీయాల నుంచే శాశ్వతంగా తప్పుకుంటా. ప్రజలకు జగన్ హత్యా రాజకీయాలపై పూర్తి అవగాహన వచ్చేసింది. అందుకే ఇప్పుడు తాను చాలా మంచివాడినని చెప్పుకుంటూ జగన్ నాటకాలు ఆడుతున్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ వంటి వారు కూడా పొంతన లేని వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో తమకున్న క్రెడిబిలిటీని పూర్తిగా కోల్పోతున్నారు."అని ఎంపీ సీఎం రమేష్ చెప్పారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన

: వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ, మే 23 (నేటి శుభోదయ):- ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా నిర్వహణ, ప్రత్యేక సవరణ కార్యక్రమాలు పోలింగ్ కేంద్రాల రేష్నలైజేషన్, బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం, ఓటర్ల వివరాల సవరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఫారం-6, 6ఏ, 7, 8లకు సంబంధించిన దరఖాస్తుల స్థితిని సమీక్షిస్తూ అర్హులైన ప్రతి ఓటరు తమ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా సమర్పించేలా రాజకీయ పార్టీలు సహకరించాలని కమిషనర్ కోరారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్ల మ్యాపింగ్ పురోగతిని సమీక్షించి, నియోజకవర్గంలో మ్యాపింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అన్ని ఏఈఆర్వోలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్ల (దీూాలు) నియామక వివరాలను త్వరితగతిన సమర్పించాలని ఆదేశించారు. "బుక్ ఎ కాల్ విత్ బీఎల్ఓస్" మాడ్యూల్ ద్వారా ఓటర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించినట్లు సమావేశంలో వెల్లడించారు. అదేవిధంగా ఓటర్ల పేర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, షిఫ్టింగ్ వంటి అంశాలను రాజకీయ పార్టీలు జాగ్రత్తగా పరిశీలించి లోపాలుంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ఎస్ఐఆర్-2026 కార్యక్రమానికి సంబంధించి బీఎల్ఓ శిక్షణ, ఇంటింటి పరిశీలన, డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా ప్రచురణ తదితర షెడ్యూల్‌ను సమావేశంలో వివరించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, సమర్థత కోసం రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ మరియు ఏఈఆర్వో కె. సంజయ్ రత్న కుమార్, ఏఈఆర్వో ఓ అసిస్టెంట్ సిటీ ప్లానర్- వై. రాంబాబు, ఏఈఆర్వో ఓ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి. సత్య కుమారి, ఏఈఆర్వో జోన్- జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, ఏఈఆర్వో ఓ తహసీల్దార్ అబ్దుల్ రహిమాన్, ఏఈఆర్వో ఓ తహసీల్దార్ కె. లక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్ పాల్గొన్నారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్. నరసింహారావు (ఐఎన్‌సీపీ), ఎన్. వీరభద్రరావు (సీపీఐ), బి. రమణ (సీపీఐ మార్క్సిస్ట్), ఎన్. వెంకట్ (బీజేపీ), ఎన్. సాంబశివరావు (టీడీపీ), జి. సుందర్ పాల్ (వైఎస్సార్సీపీ), వంశీ కృష్ణ (జనసేన) పాల్గొన్నారు.

## వేగేశన నరేంద్ర వర్మ రాజు గారి పుట్టినరోజు సందర్భంగా ఏరియా వైద్యశాల నందు పళ్ళు పంపిణీ చేసిన పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనువాసరావు.



బాపట్ల నేటి శుభోదయమే 23:బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారి పుట్టినరోజు సందర్భంగా బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో బాపట్ల ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాడిచెట్టు మీద నుండి కింద పడ్డ వ్యక్తి కి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి.



బాపట్ల నేటి శుభోదయమే 23:బాపట్ల మండలం అడవి పంచాయతీ పాండురంగాపురం కొత్త వాడరేవు గ్రామానికి చెందిన వారి సుబ్రమణ్యం రెడ్డి 108 బూత్ ఇంచార్జీ ప్రమాదవ శాస్తూ తాడి చెట్టు మీద నుండి పడటంతో కాలుకు తీవ్రగాయం అయినది. సుబ్రమణ్యం రెడ్డినీ పరామర్శించి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ జన్మదినోత్సవ సందర్భంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండలం టిడిపి అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, చెన్నుపాటి కిషోర్, పాండురంగపురం టీడీపీ నాయకులు కుక్కల శ్రీనివాస రెడ్డి , బాల కోటేశ్వరరావు, లక్ష్మారెడ్డి, సమ్మెట మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు..

## అగ్ని బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండ



పులిచెర్ల, మే 23,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం కల్లూరు లో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన గుర్రంకొండ నూర్ భాషా కుటుంబాన్ని పులిచెర్ల తహసీల్దార్ జయసింహా పరామర్శించారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపించినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.తాత్కాలిక సహాయక చర్యగా 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను కార్యాలయ సిబ్బంది ద్వారా అందజేశారు. అధికారులు కుటుంబానికి ధైర్యం చెబుతూ అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ముబారక్, వీఆర్ఓ మౌనిక, వీఆర్ఏ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నాయకుడు అంటే బాపట్ల జిల్లా ..

### బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు.

గారిలా ఉండాలి..పుట్టినరోజు శుభాకాంక్షలు

అందించి అయన ను కొనియాడుతున్న బాపట్ల నియోజకవర్గ ప్రజలు



బాపట్ల నేటి శుభోదయమే 23 :పురాణాల్లో రాజులు గురించి చదివాము విన్నాము...ప్రజల కోసం రాజు ఆనాటి కాలం లో మారు వేషం లో వెళ్లి సాధారణ వ్యక్తి గా ... వారితో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని.. నాయకుడు గా నిర్ణయాలు తీసుకొని వారి కష్టాలు తీరుస్తాడు...ప్రజలందరి శ్రేయస్సు కోసం...ప్రజల సమస్యలు ను దృష్టి లో ఉంచుకొని..రాజకీయ ప్రలోభాలు ఉన్నా....ప్రజల కోసం సేవ చేసే నిజమైన రాజు...మన రాజు వేగేశన నరేంద్ర వర్మ రాజుఅనుకున్న సమయంలో ... నియోజకవర్గంలో అభివృద్ధి కి నాంది పలుకుతూ...నడవడిక తో పక్కా ప్రణాళిక తో...నిస్వార్థంగా అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం అందించేలా...అభివృద్ధి దిశలో ముందుకు నడుపుతూ...ఆంధ్ర రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానము లో నియోజకవర్గాన్ని నిలబెట్టడానికి ముందు ఉండి నడిపిస్తున్నారు ... మన రాజు... వేగేశన నరేంద్ర వర్మ రాజు రాజకీయ...విమర్శలు కి కుంగి పోకుండా... పొగడ్తలు కి పొంగి పోకుండా...రెంటినీ సమంగా విని...ప్రజలకి మంచి చేయాలి అని ఉద్దేశ్యం తో...ప్రతిపక్షము చేసే విమర్శలు ను ఓపికగా విని... బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఏమి కావాలో...అది చేసి చూపించారు....మన రాజు... వేగేశన నరేంద్ర వర్మ రాజు ఒకవైపు నియోజకవర్గ అభివృద్ధి పనులు...మరోవైపు సంక్షేమ పథకాలు కొనసాగుతూ... ముఖ్యమంత్రి సహాయనిధి కేవలం 15నెలల వ్యవధిలో కోట్ల రూపాయలు.. పార్టీలకి అతీతంగా... కుల,మతాలకు అతీతంగా... అందించిన ఏకైక నాయకుడు.. బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అని తెలుపుతూ....అభివృద్ధి అంటేనే...ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ... అని కొనియాడుతున్నారు....బాపట్ల నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.... హాట్స్ ఆఫ్ టూ.. ఎమ్మెల్యే సార్....పుట్టినరోజు శుభాకాంక్షలు.జిట్టా శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, బాపట్ల

## పాలిసెట్ లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ



ఖమ్మం, నేటి శుభోదయ ::తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 10 వ తరగతి విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పాలిసెట్ ప్రవేశ పరీక్షలో ఖమ్మం శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. ఈ ప్రవేశ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 98,000 మంది విద్యార్థులు హాజరయ్యారు. గీతాంజలి పాఠశాల విద్యార్థి పి.నవదీప్ ఎం బిఐపిసి విభాగంలో 116.5 / 120 మార్కులు సాధించి స్టేట్ 35వ ర్యాంకు, ఎం పిసి విభాగంలో 118 / 120 మార్కులు సాధించి స్టేట్ 54 వ ర్యాంక్ సాధించాడు. ఎం బిఐపిసి విభాగంలో వెయ్యిలోపు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు జే సాత్విక్ 168 ర్యాంకు, ఎం యశశ్విత 193 ర్యాంకు, ఎస్ కే ఆసిఫ్ 304 ర్యాంకు , యు వేదశ్రీ 394 ర్యాంకు, ఎస్ శాన్విత 479 ర్యాంకు , సి హెచ్ వెంకటలక్ష్మి 533 వ ర్యాంకు సాధించారు. ఎం పి సి విభాగంలో 1000 లోపు రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులు జే సాత్విక్ 338 వ ర్యాంకు , ఎం యశశ్విత 479 వ ర్యాంకు . ఎస్ శాన్విత 523 వ ర్యాంకు , ఎం చరణ్ 537 వ ర్యాంకు, యు వేదశ్రీ 598 వ ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ టివి అప్పారావు, డైరెక్టర్లు టి పద్మ, టి అరుణ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## భరత నాట్యానికే ఊపిరి మాధవరావు

: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: భరత నాట్యానికే ఊపిరి నటరాజ నృత్యానికేతన్ చీఫ్ ఎస్ మాధవరావు అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరంలో గల కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఉన్న ఏసీ పంక్షన్ హాల్ లో నటరాజ నృత్యానికేతన్ ఆధ్వర్యంలో యాభై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత నూతి కాంగ్రెస్ నాయకులు చల్లా ప్రతిభా రెడ్డి, బోజేడ్ల సత్యనారాయణ, గోపాల్, సీనియర్ జర్నలిస్టు మాధవరావు యెగినాటి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ నేటి తరంలో భరతనాట్యం, కూచిపూడి,కటక్ లాంటి వాటిని మరిచిపోకుండా భవిష్యత్తు తరాలకు చెందిన చిన్నారులకు కళను వెలికితీసి ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి మాధవరావు అని తెలిపారు. మాస్టర్ మాధవరావు వద్ద శిక్షణ పొందిన వేలాది మంది వివిధ విదేశాల్లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ మన దేశ చరిత్రను తిరగరాసే విధంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ నాయకురాలు చల్లా ప్రతిభా రెడ్డి మాట్లాడుతూ కళలకు సంబంధించి రానున్న రోజుల్లో కూడా మంచి గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మోడల్, మెమోంటో లను బహుకరించారు. తొలుత చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, కూచిపూడి, కటక్ లాంటి నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

## గుడివాడలో వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం

**డంపింగ్ యార్డ్ వద్ద రూ.38 లక్షలతో ఏబీసీ సెంటర్ ప్రారంభం**

**-జిల్లాలోనే తొలి కుక్కల కుటుంబ నియంత్రణ కేంద్రం గుడివాడలో ప్రారంభం**

**-ఎస్. పి . సి. ఎ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహణ: కమిషనర్ మనోహర్**

**-గ్రామపంచాయతీలకూ సేవలు విస్తరిస్తాం:ఎమ్మెల్యే**


**సర్జరీ తర్వాత కోలుకున్నాకే కుక్కలను తిరిగి వదులుతామని వెల్లడి.**

గుడివాడ మే 23 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ పట్టణంలో వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా పురపాలక సంఘం చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ ఏలూరు రోడ్డులోని డంపింగ్ యార్డ్ వద్ద మున్సిపల్ జనరల్ ఫండ్స్ రూ.38 లక్షలతో నిర్మించిన కుక్కల కుటుంబ నియంత్రణ కేంద్రం ( ఏబీసీ సెంటర్)ను శనివారం సాయంత్రం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. కేంద్రంలో కుక్కల కోసం ఏర్పాటుచేసిన వసతులు, సర్జరీ, అనంతరం వైద్య చికిత్సల ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, వెటర్నరీ వైద్యులు ఎమ్మెల్యేకు వివరించారు. పూర్తిగా సెంట్రల్ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ ఆన్ యానిమల్ సంస్థ మార్గ నిర్దేశాలకు అనుగుణంగా నిపుణుల కమిటీ నేతృత్వంలో, ఏజెన్సీ సంస్థ పర్యవేక్షణలో ఈ ఏబీసీ సెంటర్ పనిచేస్తుందని కమిషనర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ జిల్లాలోని తొలి ఏబీసీ సెంటర్ గుడివాడలో ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. గుడివాడ పురపాలక సంఘం ఏర్పాటుచేసిన ఈ సెంటర్ సేవలను మున్సిపాలిటీ పరిధితో పాటు చుట్టుపక్కల గ్రామపంచాయతీల్లో కూడా వినియోగించుకోవచ్చని చెప్పారు. వీధి కుక్కలను పట్టుకొచ్చి కుటుంబ నియంత్రణ సర్జరీ చేసిన అనంతరం పూర్తిగా కోలుకున్న తర్వాతే తిరిగి వాటిని దొరికిన ప్రాంతంలోనే వదిలిపెడతారని స్పష్టం చేశారు. దీనివల్ల కుక్కల సంతతి అదుపులో ఉండటంతో పాటు ప్రజలకు వాటి వల్ల కలిగే ఇబ్బందులు, రేబిస్ వంటి వ్యాధుల ముప్పు తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సెంటర్‌ను సమర్థంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్,గుడివాడ నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, దానేటి సన్యాసిరావు మున్సిపల్ డి.ఈ సతీష్ చంద్ర, ఏ.ఈ రాజేష్, పబ్లిక్ హెల్త్ డి. ఈ పాండురంగ, వెటర్నరీ వైద్యులు యన్ హరికృష్ణ, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, సింగాల రాధాకృష్ణ, పంచకర్ల మహేష్, సీతయ్య, లోయ శివాజీ, నిమ్మగడ్డ సత్యసాయి,వెటర్నరీ వైద్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## "వై.సి.పి.పాలనలో మోసపోయాం

**అప్పారావుపేటలో బాధితుల ఆవేదన**

**న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బొలిశెట్టి"**



తాడేపల్లిగూడెం మే 23 (అవినాష్ మారంపూడి నేటి శుభోదయ)::: ఇల్లులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమాకుర్చటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. వైసిపి హయాంలో మోసపోయిన బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట గ్రామానికి చెందిన సుమారు 40 మంది లబ్ధిదారులు శనివారం స్థానిక జనసేన కార్యాలయంలోఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చారు.గత వైసిపి హయాంలో ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేశారని, కానీ అవి ఎక్కడ ఉన్నాయో తెలియటంలేదని వాపోయారు.ఈ విషయంలో తమను వైసిపి నేతలు మోసం చేశారని బాధితులు ఆరోపించారు. ఈ విషయాన్ని అప్పారావుపేట జనసేన నాయకుల సహకారంతో శనివారం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లామని, తమకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని బాధితులు తెలిపారు.

## - శ్రీ చైతన్య విద్యార్థికి పాలీసెట్ లో 35వ ర్యాంకు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక మమత హాస్పిటల్ రోడ్డులో గల శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్లో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థి గేల్లా ఆశ్రిత్ శనివారం ప్రకటించిన పాలీసెట్ ఎంట్రన్స్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 35వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. ఏడవ తరగతి నుండి ఐ.పీ.ఎల్ ఐ.సి. బ్యాచ్ లో ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ పొందటం వల్లనే ఈ ఘనత సాధించడం జరిగిందని విద్యార్థి పేర్కొన్నాడు. తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, ఆల్ ఇండియా అకాడమిక్ కో ఆర్డినేటర్ సతీష్ విద్యార్థి ని అభినందించారు. శ్రీవిద్య మాట్లాడుతూ ఐ.ఐ.టీ ఫౌండేషన్ వలన విద్యార్థులు ప్రతిష్టాత్మక జాతీయ ఒలింపియాడ్ పరీక్షలు అయినటువంటి ఐ. ఎన్. ఎం. ఓ. ఐ. ఏ. పి. టీ. లో కూడా తమ సత్తాచాటుతున్నారని, గత నెలలో ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ఇదే స్కూల్ విద్యార్థిని కె. వృథీకాకృష్ణకు స్టేట్ ఫస్ట్ మార్క్ 600 కు గాను 597 సాధించిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో పాఠశాలల డీ.జీ.ఎం. చేతన్ మాధుర్ ప్రిన్సిపల్ టీ.ఎల్.ఎన్ శర్మ, కోఆర్డినేటర్ కృష్ణారావు, వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణ రెడ్డి, డీన్స్ కే.వి.ఆర్, హరినాద్ రెడ్డి ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## "జనసైనికుడు రమణ సేవలు అమూల్యం ఎమ్మెల్యే బొలిశెట్టి"




(తాడేపల్లిగూడెం మే 23 అవినాష్ మారంపూడి)::: బలుసులమ్మ తల్లి సేవకుడు,పాతూరు యూత్ సభ్యుడు,జనసైనికుడు చవ్వాకుల రమణ సమాజానికి అమూల్యమైన సేవలు అందించారని శాసన సభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. చిన్న వయసులోనే ఆయన ఆకస్మిక మరణం చెందటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పాతూరులో రమణ కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే పరామర్శించారు. తన వ్యక్తి గత సహాయంగా రూ.3లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతూరు యూత్ సభ్యుని గా,బలుసులమ్మ సేవకుడిగా మరువలేని సేవలు అందించారని కొనియాడారు. బలుసులమ్మ జాతర సందర్భంగా అహర్నిశలు భక్తులకు సేవలు అందించారని అన్నారు.జనసేన కార్యకర్తగా పార్టీ కార్యక్రమాలలో చురుగ్గాపాల్గొనే రమణ లేకపోవడం పార్టీకి తీరనిలోటని అన్నారు. రమణ ఇద్దరు కుమారుల విద్యాభ్యాసానికి సహ...

## కూరగాయల మార్కెట్ లో కెమెరాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 44వ డివిజన్ లో కార్పొరేషన్ కూరగాయల మార్కెట్లో లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, డైనమిక్ లీడర్ డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆదేశాలతో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య సహకారంతో శనివారం మార్కెట్లో లో సీసీ కెమెరాలు అమర్చడం జరిగింది. 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ సీసీ కెమెరాలును పర్యవేక్షించడం జరిగింది. మార్కెట్లో సీసీ కెమెరాలు అమర్చటం పట్ల వ్యాపారస్తులు, వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు.



## భగీరథుడి' ఆశయానికి అధికారుల తూట్లు

**- కోమట్లగూడెంలో ఎనిమిది నెలలుగా మిషన్ భగీరథ పైపుల లీకేజీ**

**- రెండు ప్రధాన ప్రాంతాల్లో పగిలిన పైపులు- పట్టించుకోని పాలకులు, అధికారులు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించి, ప్రజల నీటి కష్టాలను తీర్చాలనే ఉన్నత లక్ష్యంతో రూపుదిద్దుకున్న 'మిషన్ భగీరథ' పథకం, క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల కోమట్లగూడెం గ్రామంలో అభాసుపాలవుతోంది. "ఇంటింటికీ నీరిస్తాం తాగునీటి బాధలు తప్పిస్తాం" అని చెప్పే అధికారులు, గత ఎనిమిది నెలలుగా లీకేజీలతో వృథా అవుతున్న నీటిని, దాహంతో అల్లాడుతున్న గ్రామస్తుల ఆక్రందనలను పట్టించుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారు.కోమట్లగూడెం గ్రామంలో నెలకొన్న రెండు ప్రధాన సమస్యలపై గ్రామస్తులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, ఫిర్యాదులు చేసినా అధికారుల గుండె కరగకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సాగర కాలువ వద్ద ఎనిమిది నెలలుగా వృథా అవుతున్న జలాలుకోమట్లగూడెం గ్రామం నుండి నాగిలిగుండ పోయే దారిలో, సాగర కాలువ సమీపంలో గత ఎనిమిది నెలల క్రితం మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ పగిలిపోయింది. అప్పటి నుంచి ప్రతిరోజూ వేలాది లీటర్ల శుద్ధి చేసిన తాగునీరు వృథాగా రోడ్లపాలు, కాలువల పాలు అవుతోంది. దీనివల్ల ఒకవైపు ప్రభుత్వ సంపద బూడిదలో పోసిన పన్నీరవుతుంటే, మరోవైపు పైపులైన్ రిపేరు చేయాలంటూ గ్రామస్తులు మండల అధికారులకు, సంబంధిత సిబ్బందికి వినతులు ఇచ్చి అలసిపోయారు. 'సమస్యను పరిష్కరిస్తాం' అనే కనీస స్పందన కూడా అధికారుల నుండి కరువైందంటే వారి నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మూలగొంది వీధిలో నీరు లేక 10 ఇళ్ల వాసుల అవస్థలు!మరోవైపు, గ్రామంలోని మూలగొంది ఎలమద్ది శేషమ్మ ఇంటి ముందు కూడా గత ఎనిమిది నెలలుగా మిషన్ భగీరథ పైపు పగిలిపోయింది. ఈ లీకేజీ కారణంగా ఆ వీధిలోని దాదాపు 10 ఇళ్లకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఇంట్లో నిత్య అవసరాలకు, వంట వండుకోవడానికి చుక్క నీరు రాక ఆయా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. పొరుగు వీధుల నుంచో, బావుల నుంచో నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ విషయమై గ్రామ పంచాయతీ అధికారులకు, మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా, ఏ ఒక్క అధికారి కూడా అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు.ప్రశ్నార్థకంగా మారిన 'మిషన్ భగీరథ' లక్ష్యం! వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక పథకం యొక్క అసలు ఉద్దేశం. ప్రజల దాహార్తిని తీర్చడం. కానీ, క్షేత్రస్థాయి అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల పథకం లక్ష్యం దారి తప్పుతోంది. ఒకవైపు నీరు వృథా అవుతుంటే, మరోవైపు ప్రజలు నీళ్ల కోసం అల్లాడుతున్నారు. ఎనిమిది నెలల సమయం అంటే చిన్న విషయం కాదు. అధికారుల ఈ తాత్సారం వారి అలసత్వానికి నిదర్శనం.ఇకనైనా కనువిప్పు కలుగుతుందా కోమట్లగూడెం గ్రామస్తుల సహనానికి అధికారులు ఇంకా పరీక్ష పెట్టకుండా, తక్షణమే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నాగిలిగుండ దారిలోని సాగర కాలువ వద్ద మరియు మూలగొంది వీధిలో పగిలిన పైపులను యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేయాలి. నిలిచిపోయిన 10 ఇళ్లకు తాగునీటి సరఫరాను పునరుద్ధరించి, గ్రామంలోని నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోమట్లగూడెం ప్రజలు ఉన్నతాధికారులను గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో గ్రామస్తుల నిరసన సెగలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# దివాన్ చెరువు గ్రామపంచాయతీ సమస్యలపై కమిషనర్ రాహుల్ మీనాతో ఎమ్మెల్యే 'బత్తుల' భేటీ...!

**- మంచినీటి సరఫరా, డ్రైనేజీలు, విద్యుత్ సమస్యలపై స్పష్టమైన ప్రణాళికలతో చర్చించిన ఎమ్మెల్యే బలరామకృష్ణ..- సానుకూలంగా స్పందించిన రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్‌చెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని పలు ప్రధాన సమస్యల పరిష్కారం కోసం రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనాను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. తాగునీరు,డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు.రాజానగరం నియోజకవర్గ పరిధిలోని దివాన్‌చెరువు గ్రామ పంచాయతీలో ఎదురవుతున్న పలు ప్రధాన ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని శాసనసభ్యులు బలరామ కృష్ణ కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలు, వార్డుల్లో ఉన్న మౌలిక వసతుల కొరత, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దివాన్‌చెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలపై మున్సిపల్ కమిషనర్ తో సమగ్రంగా చర్చించారు. సుమారు ఒక కోటి రూపాయలకు పైగా అంచనా వ్యయంతో కూడిన డ్రైనేజీ, తాగునీటి ప్రాజెక్టులతో పాటు మిగిలిన సమస్యలను కూడా యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. దివాన్‌చెరువు గ్రామ పంచాయతీ పరిధిలో తక్షణమే చేపట్టాల్సిన పనుల వివరాల నివేదికను ఈ సందర్భంగా కమిషనర్‌కు ఎమ్మెల్యే బలరామకృష్ణ అందజేశారు.

**- మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధాన సమస్యలు -**

ట్రాక్టర్ల కొనుగోలు : శ్రీరాంపురం, రఘునాధపురం, స్వరూపనగర్, శ్రీరూపనగర్ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ కొరకు 3 కొత్త ట్రాక్టర్ల కొనుగోలు. వైద్యశాల మరమ్మతులు: శ్రీరాంపురం హెల్త్ క్లినిక్‌లో విద్యుత్ మౌలిక సదుపాయాల అత్యవసర మరమ్మతులు.

**విద్యుత్ దీపాలు పరికరాలు:**

అదనపు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఎల్‌ఈడీ బల్బులు మరియు ఇతర విద్యుత్ పరికరాల ఏర్పాటు. -హైవే కనెక్టింగ్ డ్రైన్: జాతీయ రహదారికి అనుసంధానంగా నిర్మించాల్సిన ప్రధాన సీసీ డ్రెయిన్ నిర్మాణం (అంచనా వ్యయం: రూ. 30.00 లక్షలు). ఇంకా అనేక సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. పై విషయాలపై సానుకూలంగా స్పందించిన రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా త్వరలోనే ఈ సమస్యలన్నీ కూడా క్లియర్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోట పవన్ రాజేందర్, జనసేన సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, బోయిడి వెంకటేష్, నాతిపం దొరబాబు, ఎర్రం శెట్టి శ్రీను, రాజు వేణు, వీరితో పాటుగా జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.




## తాడేపల్లిగూడెం ఏరియా హాస్పిటల్ వద్ద ఆపరేషన్ క్లీన్ స్వీప్ కమిషనర్ . యేసుబాబు స్వయంగా పారిశుధ్య పనులు క్లీన్ షిప్ చేశారు.




తాడేపల్లిగూడెం మే 23 (అవినాష్ మారంపూడి నేటి-శుభోదయ)తాడేపల్లిగూడెం ఏరియా హాస్పిటల్ వద్ద ఆపరేషన్ క్లీన్ స్వీప్ కమిషనర్ . యేసుబాబు స్వయంగా పారిశుధ్య పనులు క్లీన్ షిప్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం పురపాలక సంఘం లోని ఏరియా హాస్పిటల్ వద్ద మున్సిపల్ కమిషనర్ వీ. యేసుబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏరియా హాస్పిటల్ వద్ద రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను కమిషనర్ వీ. యేసుబాబు స్వయంగా చీపురు పట్టి శుభ్రం చేశారు. అధికారులు, సిబ్బందితో కలిసి శ్రమదానం చేశారు.మురుగు కాల్వల శుభ్రత హాస్పిటల్ రోడ్డు పక్కన ఉన్న మురుగు కాల్వలను శుభ్రం చేయించి, పూడిక తీయించారు. దోమలు వ్యాపించకుండా బ్లీచింగ్, మలేరియా ఆయిల్ స్ప్రే చేయించారు.భారీగా పాల్గొన్న సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, శానిటేషన్ కార్మికులు, స్థానిక రాజకీయ నాయకులు, పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ వీ. యేసుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'ను పకడ్బందీగా అమలు చేస్తున్నాము అన్నారు.ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం బాగుంటుంది అని అధికారులు చెప్పడమే కాకుండా చేసి చూపించమన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అని పిలుపునిచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## టీడీపీ క్లస్టర్ స్థాయి మినిమహానాడు సభలను విజయవంతం చేయండి..'

**- జిల్లా టీడీపీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణచౌదరి**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన నియోజకవర్గంలోని క్లస్టర్ స్థాయి మినిమహానాడు సభలను విజయవంతం చేయాలని రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు, రాజనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి పిలుపు నిచ్చారు. కోరుకొండ మండలం బురుగూపూడి గేట్ వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మినీ మహానాడు సభల ఏర్పాట్లపై శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ.. రాజానగరం నియోజకవర్గంలో మిని మహానాడు కార్యక్రమాన్ని క్లస్టర్ స్థాయిలో 27, 28 తేదీలలో (బుధవారం, గురువారం) సమావేశాలు నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. టీడీపీ మినీ మహానాడు సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కోరుకొండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దూది కాంతారావు, సొసైటీ చైర్మన్ కంటే కేశవరావు, అడపా వీరబాబు తదితరులు మాట్లాడుతూ, కోరుకొండ మండలంలో బూరుగుపూడి గేటు వద్ద ఉన్న కార్యాలయంలోనూ, నరసాపురంలో, శ్రీరంగపట్నంలో మినీ మహానాడు సభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో, మాజీ ఏఎంసీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు, గంగిశెట్టి చంటిబాబు, టీడీపీ నాయకులు గడ్డం తిమ్మారావు, వలవల రాజా, గద్దె వెంకటకృష్ణ చౌదరి, తెలగంశెట్టి శ్రీను, నూనె వెంకన్న, మాధబోయిన అప్పారావు, బండి ప్రసాద్, రొంగల శ్రీను, కొయ్య సామ్యూల్, దిడ్డి మాధవరావు, పెదపాటి భీమరాజు, కోర్పు బుజ్జి, చిటిప్రోలు పద్ధరాజు, అట్రు రాజేష్ చౌదరి, సోడసాని త్రిమూర్తులు, మాతా ప్రభు, బందారు అచ్చారావు, తదితరులు



## 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు గ్రీన్ సిగ్నల్



: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత కింద 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను కేటాయించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశం ఇందిరమ్మ ఇండ్లతో పాటు పలు కీలక అంశాలకు ఆమోదముద్ర వేసింది. జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.

హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలోని 24 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో కూడా 1 లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని మంత్రిమండలి తీర్మానించింది. ఈ ప్రాంతంలో ఇంటి స్థలం ఉన్న వారు తక్కువగా ఉన్నందున నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రస్తుతం వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే స్థలాలను గుర్తించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది.

రాష్ట్రంలో 15 వేల కుటుంబాలు పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్నట్టు వివిధ సర్వేల్లో వెల్లడైన నేపథ్యంలో ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించాలని మంత్రిమండలి తీర్మానించింది.

మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి ఈ వివరాలను మీడియా సమావేశంలో శనివారం వెల్లడించారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి తెలంగాణలోని జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడానికి మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది.

2027లో ప్రతిష్టాత్మక గోదావరి పుష్కరాలకు సంబంధించి వివిధ పనుల కోసం 1000 కోట్ల రూపాయలు కేటాయించింది.

విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్ డిఎస్ ఎస్ లో చేరేందుకు తెలంగాణ డిస్కంలు తయారు చేసిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణ, పునరావాసం, మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు మంత్రివర్గం 587 కోట్ల రూపాయలు కేటాయించింది.

రాష్ట్రంలోని అన్ని డీసీఎంఎస్‌లను మార్కెఫెడ్‌లో, అలాగే రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను హాకాలో విలీనం చేయాలని తీర్మానించింది.

2030 నాటికి ప్రపంచంలోని టాప్ 5 లైఫ్ సైన్సెస్ హబ్‌లలో ఒకటిగా తెలంగాణను నిలబెట్టాలన్న సంకల్పంతో నెక్స్ట్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026 -- 30 ను మంత్రివర్గం ఆమోదించింది. దావోస్ పర్యటన సందర్భంగా ఈ పాలసీని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రకటించారు.

వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలతో పాటు 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యంగా పాలసీ రూపకల్పన జరిగింది. లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్, మెడికల్ ఇన్నోవేషన్ రంగాల్లో భారీ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే దిశగా పాలసీ రూపొందించారు.

యువతకు పరిశోధన, తయారీ, డిజిటల్ హెల్త్, గ్లోబల్ ఇన్నోవేషన్ రంగాల్లో మంచి అవకాశాలు కల్పించాలని, ఇప్పటివరకు ఎక్కువగా తయారీ రంగంపై దృష్టి ఉండగా, ఇకనుంచి ఇన్నోవేషన్, రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ (ఆర్ అండ్ డి) యూనిట్లను కూడా పరిశ్రమలుగా గుర్తించే విధంగా ఈ పాలసీలో మార్పు తీసుకురావాలని మంత్రిమండలి నిర్ణయించింది.

## నీ చరిత్ర ఏంటో ప్రజలకు తెలుసు

పెనుకొండ, : 'పరిటాల రవిని, వివేకానందరెడ్డిని చంపిందెవరో ప్రజలకు తెలుసు...రాజారెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నీ చరిత్ర తెలియని వారెవ్వరూ లేరు... నువ్వు మదర్ థెరిస్సాలా శాంతి దూతనని చెప్పుకుంటే నమ్మేవాళ్లెవరూ లేరు... నీ సిద్ధాంతం విధ్వంసమైతే... మాది అభివృద్ధి సిద్ధాంతం' అని జగన్ రెడ్డి పై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఫ్యాక్షనిజాన్ని అంతం చేసి, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలో శనివారం నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, జగన్, ఆయన తాత, తండ్రి చరిత్ర ఏంటో ప్రజలందరికీ తెలుసన్నారు. ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఎటువంటి వారో ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి చెప్పొచ్చునన్నారు. పరిటాల రవిని, వివేకానందరెడ్డిని ఎవరు హత్య చేశారో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. రప్పా రప్పా అని నరికితే తప్పేంటని ప్రెస్ మీట్ లోనే జగన్ అన్నారన్నారు. తాను గాంధేయ వాదనని, మదర్ థెరిస్సాలా శాంతిదూతని చెప్పుకుంటుంటే జనాలు నవ్వుతున్నారని అన్నారు. అయిదేళ్ల పాలనా కాలంలో రాయలసీమలోగాని, రాష్ట్రంలోని ఒక్క కొత్త పరిశ్రమ ఏర్పాటు చేశారా..? అని జగన్ ను మంత్రి సవిత ప్రశ్నించారు.

మాది క్లీన్ చరిత్ర

ఎన్టీఆర్ రాకతోనే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్య లభించిందని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో ఫ్యాక్షనిజాన్ని అంతమొందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. విద్యకు, అభివృద్ధికి ప్రాముఖ్యతినిచ్చి, ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. తండ్రిని స్ఫూర్తిగా తీసుకుని మంత్రి నారా లోకేశ్ రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 23 నెలలో కాలంలో రూ.25 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. తమ నాయకులది, తమ చరిత్ర క్లీన్ గా ఉందని, జగన్ హయం దోపిడితో సాగిందని మంత్రి సవిత అన్నారు.

## ప్రభుత్వ విప్ పదవికి జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా



అమరావతి : రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ విప్ పదవికి అరవ శ్రీధర్ రాజీనామా చేశారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మీద ఇటీవలి కాలంలో పలు ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా ఓ వివాహిత మహిళ అరవ శ్రీధర్ మీద చేసిన ఆరోపణలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపాయి. దీనిపై జనసేన విచారణ కమిటీని ఏర్పాటు చేయగా.. అరవ శ్రీధర్ తన వివరణ కూడా తెలియజేశారు. అయితే ఆ తర్వాత కూడా బాధితురాలు మరిన్ని వీడియోలు విడుదల చేయటం.. వివిధ అంశాలలో అరవ శ్రీధర్ మీద ఆరోపణలు రావటంతో ఆయన ప్రభుత్వ విప్ పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం. ఈ మేరకు డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు తన రాజీనామా లేఖను సమర్పించారు. మరోవైపు రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో పవన్ కళ్యాణ్ శనివారం సమావేశమైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా తమపై వస్తున్న ఆరోపణలపై ఇద్దరు ఎమ్మెల్యేలు తమ వివరణ వినిపించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే శాసన సభలో విప్‌గా ఉన్న అరవ శ్రీధర్ తన విప్ పదవికి రాజీనామా పత్రాన్ని అందచేశారు. వ్యక్తిగత కారణాలతో విప్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు అరవ శ్రీధర్ తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణలు, నెలకొన్న వివాదాలపై పవన్ కళ్యాణ్‌కు వివరణ ఇచ్చినట్లు తెలిసింది. కొన్ని రోజులుగా రైల్వేకోడూరుకు చెందిన ఓ మహిళ సామాజిక మాధ్యమాల్లో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మీద చేస్తున్న ఆరోపణల వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. తనను పెళ్లి చేసుకుంటానని అరవ శ్రీధర్ తనను నమ్మించి మోసం చేశారంటూ సామాజిక మాధ్యమాల్లో పలు సంచలన వీడియోలు విడుదల చేశారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే కేసు నమోదై విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై మరికొన్ని రాజకీయపరమైన ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే అసెంబ్లీలో విప్ పదవికి అరవ శ్రీధర్ రాజీనామా చేసినట్లు తెలిసింది. అయితే రాజీనామా లేఖలో వ్యక్తిగత కారణాలతో అని పేర్కొన్నారు.

## ప్రధాని మోడీని దుర్భాలాషలాడినందుకు యుపి కాంగ్రెస్ అధ్యక్షుడిపై కేసు నమోదు



లక్నో : ప్రధాని మోడీని దుర్భాలాషలాడినందుకు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్‌పై కేసు నమోదైంది. కొట్వాలి నగర్ పోలీస్ స్టేషన్‌లో బిజెపి కార్యకర్త నీరజ్ రావత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజయ్ రాయ్‌పై శనివారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. కాగా, మే 22వ తేదీన సమద్ నగర్ ప్రాంతంలో మాజీ యుపి కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి బ్రిజ్‌రాజ్ అహిర్వార్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో అజయ్ రాయ్ పాల్గొన్నారు. ఆయన ఈ కార్యక్రమానికి 15 -- 16 కాన్వాయ్‌లలో 25-30 మంది మద్దతుదారులతో వచ్చి రోడ్డును దిగ్బంధించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించాని నీరజ్ రావత్ ఫిర్యాదు చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో రాయ్ ప్రధాని మోడీని దుర్భాలాషడారాని, ఆయనపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు ఉపయోగించారని వీటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని నీరజ్ రావత్ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. అయితే ఈ వీడియో నకిలీదని, బిజెపి ఎఐతో రూపొందించిందని అజయ్ రాయ్ మీడియాకు వెల్లడించారు. తాను కూడా ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు. అజయ్ రాయ్ ప్రధాని మోడీపై చేసిన వ్యాఖ్యలను బిజెపి నేతలు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి ఖండించారు. ఈ ఘటనలో బ్రిజ్‌రాజ్ అహిర్వార్, అజయ్ రాయ్‌తోపాటు అతని వెంట వచ్చిన 25-30 మంది మద్దతుదారులపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిపై భారత న్యాయ సంహితలోని 126(2) (అక్రమ నిర్బంధం), 132 (ప్రభుత్వ ఉద్యోగిని విధి నిర్వహణ నుండి నిరోధించడానికి దాడి లేదా నేరపూరిత బలప్రయోగం), 189(2) (చట్టవిరుద్ధమైన సమావేశం), 196(1) (వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించడం), 352 (శాంతిని భగ్నం చేయడానికి రెచ్చగొట్టే ఉద్దేశ్యంతో ఉద్దేశపూర్వకంగా అవమానించడం) సహా పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాంగ్రెస్ నేత రాహుల్ మే 19-20 తేదీల్లో రాయ్‌బరేలీ పర్యటనలో మోడీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల మోడీ ఐదు దేశాల పర్యటనలో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనికి 'మెలోడీ' టాఫీల ప్యాకెట్‌ను మోడీ బహుమతిగా ఇవ్వడాన్ని రాహుల్ విమర్శించారు. దౌత్యపరమైన సమస్యల నుండి దృష్టి మరల్చడానికి ప్రధాని ఇలా వ్యవహరిస్తున్నారని రాహుల్ వ్యాఖ్యానించారు. గతంలో రాహుల్ విదేశీ పర్యటనలపైనా బిజెపి నేతలు తీవ్రంగా విమర్శించారు. ఆయన విదేశాలకు వెళ్లి భారత్‌ను దూషిస్తున్నారని బిజెపి నేతలు దుయ్యబట్టడంతో.. రాహుల్ ప్రధాని పర్యటనపైనా తాజాగా విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యల అనంతరం.. కేవలం రెండు రోజుల్లోనే బిజెపి నేతలు యుపి కాంగ్రెస్ అధ్యక్షుడిపై కేసు నమోదు చేయడం గమనార్హం.

## బొగ్గు గనిలో గ్యాస్ పేలుడు - 82 మంది మృతి




చైనా : ఉత్తర చైనా షాంగ్జీ ప్రావిన్స్ లోని లిషునేయు బొగ్గు గనిలో గ్యాస్ పేలుడు సంభవించి 82 మంది చనిపోయారు. తొమ్మిదిమంది కార్మికుల ఆచూకీ తెలియాల్సి ఉంది. దేశంలో దశాబ్ద కాలంలో జరిగిన అత్యంత ఘోరమైన మైనింగ్ విపత్తులలో ఇది ఒకటి. ప్రమాదం జరిగిన భూగర్భంలో రెస్క్యూ బృందాలు సహాయకచర్యలు చేపట్టాయి. విపత్తుకు సంబంధించి గని అధికారులను అదుపులోకి తీసుకున్నట్లు రాష్ట్ర మీడియా నివేదించింది. షాంగ్జీ ప్రావిన్స్‌ని క్విన్యువాన్ కౌంటీలోని లిషునేయు బొగ్గు గనిలో శుక్రవారం తెల్లవారుజామున గ్యాస్ పేలుడు సంభవించింది, ఈ సమయంలో 247 మంది కార్మికులు భూగర్భంలో పని చేస్తున్నట్లు రాష్ట్ర బ్రాడ్కాస్టర్ సిసిటివి దృశ్యాల ఆధారంగా శనివారం సవరించిన టోల్ను లో ధ్రువీకరించింది. " ఈ ప్రమాదంలో 82 మంది మృతి చెందగా, తొమ్మిది మంది గల్లంతయ్యారు. మొదట రాష్ట్ర మీడియా సంస్థ జిన్హువా ప్రారంభంలో ఎనిమిది మంది చనిపోయినట్లు నివేదించింది. అయితే 200 మందికి పైగా కార్మికులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రస్తుతం మరణాల సంఖ్య పెరిగింది. చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్ ఈ విపత్తుపై స్పందిస్తూ .... ఈ విషాదం మళ్లీ జరగకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిన్హువా ప్రకారం .... ప్రమాదానికి కారణాలేమిటి, కఠినమైన జవాబుదారీతనంపై సమగ్ర దర్యాప్తును ఆదేశించారు. గాయపడినవారికి చికిత్స చేయడంలో, శోధన, రెస్క్యూ కార్యకలాపాలను నిర్వహించడంలో అధికారులు "ఏ ప్రయత్నాన్ని విడిచిపెట్టవద్దు" అని పిలుపునిచ్చారు. శనివారం రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. గత రెండు దశాబ్దాలుగా బొగ్గు గని మరణాలను తగ్గించడంలో చైనా గణనీయమైన పురోగతిని సాధించింది. 2000ల ప్రారంభం నుండి మరింత కఠినమైన భద్రతా నిబంధనలు మెరుగైన కార్యాచరణ పద్ధతుల ద్వారా గ్యాస్ పేలుళ్లు, వరదలు వల్ల మరణాలలో గణనీయమైన తగ్గింపులను సాధించింది. అయితే, లిషేన్యు పేలుడు మిగిలి ఉన్న ప్రమాదాల బలమైన రిమైండర్ను సూచిస్తుంది. ఈ సంఘటన గత పదేళ్లలో చైనాలో నివేదించబడిన అత్యంత ఘోరమైన బొగ్గు గని విపత్తులలో ఒకటిగా పరిగణించబడుతుంది.

# తులసి గబ్బార్డ్ ఎగ్జిట్.. వైట్‌హౌస్‌లో ఏం జరిగింది?




అమెరికా రాజకీయాల్లో మరోసారి సంచలన చర్చ మొదలైంది. ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అత్యంత నమ్మకస్తురాలిగా పేరున్న తులసి గబ్బార్డ్.. ఆయన శిబిరానికి దూరం కావడంపై చర్చ జోరుగా సాగుతోంది. కొందరైతే "ఆమెను పూర్తిగా పక్కన పెట్టేశారు".. "వైట్‌హౌస్ నుంచి తరిమేశారు" అనే స్థాయిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. వాస్తవానికి ఏం జరిగింది? నిజంగానే ట్రంప్‌తో విభేదాలే కారణమా? లేక ఆమె చెప్పిన వ్యక్తిగత కారణమే అసలు కారణమా?.. అమెరికాకు కీలకమైన జాతీయ గూఢచారి విభాగం డైరెక్టర్ (ఐచీ×) పదవికి తులసి గబ్బార్డ్ రాజీనామా చేశారు. తన భర్త అబ్రహాం విలియమ్స్‌కు అరుదైన ఎముక క్యాన్సర్ నిర్ధారణ కావడంతో కుటుంబానికి సమయం కేటాయించాల్సి వస్తోందని ఆమె అధికారికంగా ప్రకటించారు. "ఈ సమయంలో ఆయనతో ఉండటం నా బాధ్యత" అంటూ ట్రంప్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ రాజీనామాతో జూన్ 30 నుంచి ఆమె తన బాధ్యతల నుంచి వైదొలగనున్నారు.

### భారతీయ మూలాలు లేకున్నా..

తులసి గబ్బార్డ్(45) పేరు చూసి అంతా భారతీయ నేపథ్యం ఉందని అనుకుంటారు. ఆమె తల్లిదండ్రులు భారతీయులు కాదు. వంశపారంపర్యంగానూ భారతీయ మూలాలు లేవు. తండ్రి మైక్ గబ్బర్డ్ సమోవన్-యూరోపియన్ నేపథ్యానికి చెందినవారు. తల్లి క్యారెల్ గబ్బార్డ్ అమెరికన్. కానీ ఆమె తల్లి క్యారెల్ గబ్బార్డ్‌కు హిందూ ధర్మం, వేద సంస్కృతిపై ఆసక్తి ఉండేది. అదే ప్రభావంతో కుటుంబమంతా హిందూ ఆధ్యాత్మిక జీవనశైలిని అనుసరించింది. అంతేకాదు పిల్లలందరికీ తులసి(తుల్సీ), భక్తి, జై, వృందావన్ వంటి భారతీయ/హిందూ పేర్లు పెట్టారామె. అలా.. చిన్నప్పటి నుంచే భగవద్గీత, యోగా, వేద సంప్రదాయాల మధ్య తులసి పెరిగారు. సాధారణంగా.. అమెరికాలో ఎక్కువ మంది బైబిల్‌పై ప్రమాణం చేస్తారు. కానీ, 2013లో అమెరికా ప్రతినిధుల సభ సభ్యురాలిగా ఆమె ప్రమాణం చేసేటప్పుడు భగవద్గీత మీద ప్రమాణం చేసి చర్చనీయాంశంగా మారారు. గతంలో భారత్ పర్యటించిన ఆమె సంప్రదాయ దుస్తుల్లో ఆలయాల్లో ప్రత్యేక పూజలు కూడా చేశారు. అలా హిందూ విశ్వాసాలు పాటించే అమెరికన్ రాజకీయ నాయకురాలిగా ఆమెకంటూ ఓ గుర్తింపు ఏర్పడింది.

### ఏం జరిగి ఉండొచ్చు?

అయితే ఆమె రాజీనామా వెనుక కేవలం వ్యక్తిగత కారణాలే లేవన్న చర్చ అమెరికా మీడియా వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా ఇరాన్, వెనిజులా వంటి అంతర్జాతీయ అంశాలపై ట్రంప్ టీమ్‌లో జరిగిన కీలక చర్చల నుంచి గబ్బార్డ్‌ను దూరంగా ఉంచినట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. గత కొన్ని నెలలుగా ఆమెకు వైట్‌హౌస్‌లో ప్రాధాన్యం తగ్గిందని, కీలక భద్రతా సమావేశాలకు కూడా పిలవలేదని అమెరికా మీడియా ఇప్పుడు కథనాలు ఇస్తోంది.

ప్రత్యేకించి.. ఇరాన్ విషయంలో తులసి గబ్బార్డ్ వైఖరి మొదటి నుంచి ట్రంప్ లైన్‌కు భిన్నంగా కనిపించింది. ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేస్తోందన్న వాదనపై ఆమె కొంత మితవాద ధోరణి ప్రదర్శించగా.. ట్రంప్ మాత్రం దూకుడైన వైఖరిని కొనసాగించారు. ఈ అంశంపైనే ఇద్దరి మధ్య దూరం పెరిగిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

### ట్రంప్.. పొగిడారు కదా!

ఇదే సమయంలో.. రాజీనామాకు "ఆమెను బలవంతంగా తప్పించారు" అన్న ప్రచారం కూడా ఊపందుకుంది. కొన్ని మీడియా కథనాలు వైట్‌హౌస్ వర్గాలను ఉటంకిస్తూ ఆమెను రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చినట్లు పేర్కొన్నాయి. కానీ అధికారికంగా మాత్రం ట్రంప్ అలాంటి సంకేతాలు ఇవ్వలేదు. పైగా ఆయన సోషల్‌మీడియాలో తుల్సీ గబ్బార్డ్ పనితీరును ప్రశంసిస్తూ.. "ఆమె అద్భుతంగా పనిచేశారు. మేం ఆమెను మిస్ అవుతాం" అని వ్యాఖ్యానించారు. అలా.. ఇప్పుడు అమెరికా రాజకీయ వర్గాల్లో రెండు వాదనలు వినిపిస్తున్నాయి. ఒక వర్గం "వ్యక్తిగత కారణంతోనే ఆమె తప్పుకున్నారు" అంటుండగా.. మరోవైపు "ప్రాధాన్యం తగ్గించడం, కీలక నిర్ణయాల నుంచి దూరం పెట్టడమే అసలు కారణం" అని చెబుతోంది. అయితే.. ఒకప్పుడు ట్రంప్ శిబిరంలో కీలక స్వరంగా ఎదిగిన తులసి గబ్బార్డ్.. గత కొంతకాలంగా ఆ వర్గంలో పూర్తిగా కేంద్రస్థానంలో లేరనే విషయం మాత్రం స్పష్టంగా అర్థమవుతోంది. తులసి గబ్బార్డ్ వ్యక్తిగత జీవితం కూడా అమెరికా రాజకీయాల్లో ప్రత్యేక చర్చకే దారి తీసింది. 2015లో ఆమె సినిమాటోగ్రాఫర్ అబ్రహం విలియమ్స్‌ను వివాహం చేసుకున్నారు. ఇద్దరూ హిందూ సంప్రదాయ పద్ధతిలో పెళ్లి చేసుకోవడం అప్పట్లో వార్తల్లో నిలిచింది. తులసి చిన్నప్పటి నుంచే యోగా, ధ్యానం, భగవద్గీత వంటి హిందూ ఆధ్యాత్మిక సంప్రదాయాల ప్రభావంలో పెరిగారు. రాజకీయాల్లో బిజీగా ఉన్నప్పటికీ సాధారణ జీవనశైలిని ఇష్టపడే నాయకురాలిగా ఆమెకు గుర్తింపు ఉంది. ప్రస్తుతం భర్త ఆరోగ్య సమస్యల కారణంగా కుటుంబానికే ఎక్కువ సమయం కేటాయించాలని నిర్ణయించుకున్నారు. ఈ జంటకు ఇప్పటివరకు పిల్లలు లేరు. తమ వ్యక్తిగత జీవితాన్ని ఎక్కువగా ప్రైవేట్‌గా ఉంచే ఈ జంట.. కుటుంబం, ఆధ్యాత్మిక జీవనం, ట్రావెలింగ్‌పై ఎక్కువ ఆసక్తి చూపిస్తుంటారు.


# కాలుష్యంపై సమితి పోరు



వాతావరణ స్థితిగతులు మారి, పెను ముప్పు ముంచుకొస్తున్నా చాలా దేశాలు కళ్లు మూసుకున్నాయని గురువారం వాతావరణంపై జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం తేటతెల్లం చేసింది. నిరుడు జూలైలో అంతర్జాతీయ న్యాయస్థానం(ఐసీజే) వాతావరణంపై వెలువరించిన తీర్పును సమర్థిస్తూ చేసిన తీర్మానానికి 144 దేశాలు అనుకూలంగా ఓటేశాయి. కానీ శిలాజ ఇంధనాలతో, తప్పుడు అభివృద్ధి నమూనాలతో కాలుష్యానికి కారణమవుతున్న అమెరికా, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు ఆ తీర్మానాన్ని వ్యతిరేకించాయి. మన దేశంతోపాటు 28 దేశాలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. 2015 నాటి పారిస్ ఒడంబడిక వివిధ దేశాలు ఏమేరకు ఉద్గారాలు తగ్గించుకోవాలో నిర్దేశించినా అదంతా స్వచ్ఛందంగా అమలు చేసేది మాత్రమే. కానీ తాజా తీర్మానంతో ఆ అమలు చట్టపరమైన విధిగా మారింది. అయితే దాన్ని నిర్వర్తించమని ఒత్తిడి తెచ్చేవారెవరు? వాతావరణ మార్పులకు దారితీసే విధానాలను అవలంబించటం చట్టవిరుద్ధమనీ, అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఉద్గారాలను తగ్గించి, తన పౌరులకూ, ఇరుగు పొరుగు దేశాలకూ ముప్పు ఏర్పడకుండా చూడాల్సిన కనీస బాధ్యత ప్రతి దేశానికీ ఉంటుందనీ ఐసీజే తన తీర్పులో చెప్పింది. లాభార్జనపై మాత్రమే దృష్టి పెట్టే దేశాలవల్ల ప్రజల జీవించే హక్కు, ఆరోగ్యం, ఆహారం, ఇతరేతర జీవనప్రమాణాలు దెబ్బతింటున్నాయని గుర్తుచేసింది. దురదృష్టమేమంటే ఐసీజే తీర్పుల్ని పాటించితీరాలన్న నియమం లేదు. అవి కేవలం నైతికబాధ్యతను మాత్రమే గుర్తుచేస్తాయి. ఆయా దేశాల ప్రజలు తమ ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి తప్ప ఇతరత్రా మార్గాల్లో చర్యలకు అవకాశం లేదు. ఐక్యరాజ్యసమితి తీర్మానాలకూ ఇదే వర్తిస్తుంది. ఏడాది కాలవ్యవధిలో పాకిస్తాన్, కాంగో, ఆస్ట్రియా, మధ్య యూరొప్ దేశాల్లో భారీ వరదలు సంభవించాయి. గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ ఈ స్థాయి వరదలు రాలేదని చెబుతున్నారు. అమెరికాలో కూడా మధ్య, దక్షిణ రాష్ట్రాలు రికార్డు స్థాయిలో టార్నెడోలు చవిచూశాయి. వేలాది ఇళ్లు నేలమట్టంకాగా, జనం బిక్కుబిక్కుమంటూ గడిపారు. పసిఫిక్ ద్వీపకల్ప దేశాలది తీరని వ్యథ. ముఖ్యంగా వనౌటు, తువాలు దేశాలకు ప్రకృతి వైపరీత్యాల సంగతలావుంచి అసలు తమ భూభాగమే కనుమరుగైపోతుందన్న భయం పట్టుకుంది. ఇప్పటికే అక్కడి భూగర్భ జలాలు ఉప్పగా మారి, తాగునీరు లభ్యత పడిపోయింది. వ్యవసాయం సాగక జనం వలసపోతున్నారు. ఇవన్నీ చాలవన్నట్టు ఇప్పుడు పసిఫిక్ మహాసముద్రంలో వేగంగా బలపడుతున్న సూపర్ ఎల్‌నినో అన్ని దేశాలనూ వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయనీ, కరువుకాటకాలు, పెను వర్షాలు, వరదలు జనావాసాలను ముంచెత్తనున్నాయనీ వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. భూగోళానికి ఉత్తర భాగంలో ఉండటంవల్ల నార్వే, ఫిన్లాండ్, స్వీడన్‌వంటి స్కాండినేవియన్ దేశాలకు వేడి బెడద పెద్దగా ఉండదు. వీటికి ప్రామాణికమైన విపత్తు నిర్వహణ వ్యవస్థలుండటంవల్ల వాతావరణ మార్పుల్ని తట్టుకోగలుగుతున్నాయి. స్విట్జర్లాండ్, డెన్మార్క్, సింగపూర్, న్యూజిలాండ్, ఆస్ట్రేలి యాలు సైతం వాటివాటి భౌగోళిక స్థానాలవల్లా, పకడ్బందీ చర్యలవల్లా సురక్షితమే.

కానీ భూతాపోన్నతి పెరిగి, ప్రకృతి వైపరీత్యాలు చుట్టుముట్టి, మెజారిటీ దేశాలు సంక్షోభంలో పడి ఆహారగొలుసు దెబ్బతింటే అందరికీ ప్రమాదమే. అందుకే సమస్య అందరిదీ. అయితే సమితి తీర్మానం అన్ని దేశాల వాదనలనూ పరిగణనలోకి తీసుకోవాల్సింది. శతాబ్దాలుగా పారిశ్రామికీకరణతో వాతావరణాన్ని దెబ్బతీస్తూ, ఇప్పటికీ ఎలాంటి బాధ్యతకూ సిద్ధపడని అభివృద్ధి చెందిన దేశాలనూ... హరిత ఇంధన వ్యవస్థల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న వర్ధమాన దేశాలనూ ఒకేగాటన కట్టడం, ఉద్గారాల తగ్గింపునకు అవసరమైన సాంకేతికతలను చవగ్గా అందించేందుకు సంసిద్ధంకాని దేశాలను పల్లెత్తు మాట అనకపోవడం తీర్మానం లోపం. అందుకే మన దేశమూ, మరికొన్ని దేశాలూ ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. మొత్తానికి పాశ్చాత్య దేశాల్లో సైతం వాతావరణ మార్పులపై గుబులు మొదలైందని తీర్మానంపై జరిగిన ఓటింగ్ నిరూపించింది. ఎలా చూసినా ఇది మంచి పరిణామం అని చెప్పాలి.

# కనీస వేతనాలు!



కార్మికులకు కనీస వేతనాలు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయం. ఉమ్మడి రాష్ట్రం లో ప్రకటించిన పధ్నాలుగు సంవత్సరాల తరువాత ఆ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడీ ప్రకటన వెలువరించింది. తెలంగాణలోని ఒక కోటి పదకొండు లక్షల మంది కార్మికులకు ప్రయోజనం కలుగుతుంది కనుక ఈ నిర్ణయం విస్తృత ప్రభావం వేస్తుంది. కనీస వేతనం పెంచుతూ ప్రకటించడం బాగానేవుంది కానీ ఆ పెంపుదల శాస్త్రీయంగా లేదన్నది వాస్తవం. ఈ పధ్నాలుగేళ్లలో పెరిగిన ధరలతో పోల్చితే ఈ పెంపుదల స్వల్పమే! కనీస వేతనాలను రాష్ట్రంలో 3 జోన్లుగా, వేతనాలను 4 క్యాటగిరీలుగా విభజించి ప్రకటించారు. అందులోనూ శాస్త్రీయత కొరవడింది. ఆయా జోన్లలో అన్ని రంగాల్లో ఒకే రీతిలో పెంచడం వల్ల గతంలో ఎంప్లాయ్‌మెంట్‌లో వివిధ రకాల పనులకు ఆయా రకాలుగా ఉన్న పద్ధతి లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. కనీస వేతనాల పెంపుదల సందర్భంగా కరువుభత్యం గురించి ప్రస్తావించకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారు. పెరిగిన వేతనాలు కూడా 4 క్యాటగిరీల్లో ఒక్క అన్‌స్కిల్డ్ వర్కర్లకు తప్ప మిగతా వారికి బేసిక్ కరువుభత్యం కలుపుకుని ఇప్పటికే వస్తున్న జీతానికి, పెరిగిన దానికి పెద్ద తేడా ఏమీ లేకపోవడం గమనార్హం. తెలంగాణ కాంట్రాక్టు లేబర్ జీవో నెం 11 ప్రకారం ఇప్పటికే కార్మికులు రూ.13,098 నుంచి రూ. 23,683 వరకు వేతనాలు పొందుతున్నారు. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వం పెంచింది పెద్దగా ఏమీ లేదు కదా! తెలంగాణ జీవో 4లో స్కిల్డ్ కార్మికుడికి వేతనం రూ.19,572 ఉండగా సీఎం ప్రకటించిన వేతనం రూ.18,500 మాత్రమే! గతంతో పోలిస్తే రూ.1072 తగ్గింది. ఇప్పటి వరకు అనుసరించాల్సిన ఏ ప్రామాణికాన్ని కూడా పరిగణనలోకి తీసుకోలేదని కార్మిక సంఘాలు చేస్తున్న విమర్శ సత్య దూరం కాదు. పెరిగిన ధరలు, 1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ అక్రాయ్ ఫార్ములా, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా వేతనాలు లెక్కిస్తే రూ.32 వేలు వస్తుంది. అయినప్పటికీ కార్మిక సంఘాలు కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని డిమాండ్ చేస్తున్నాయి. కార్మిక సంఘాల డిమాండ్లను పరిగణనలోకి తీసుకొని ?తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను సవరించాలి. పొరుగు రాష్ట్రం చేసింది చూసి అయినా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు వెంటనే ప్రకటించడం కనీస ధర్మం. ఇక్కడ 72 షెడ్యూల్ పరిశ్రమల్లో 50 లక్షల మందికి పైగా కార్మికులకు ఈ కనీస వేతనాలు వర్తిస్తాయి. ఉమ్మడి రాష్ట్రం లో ప్రకటించినదే తప్ప ఇక్కడ టిడిపి లేదా వైసిపి పాలకులు ఏనాడూ వాటిని పట్టించుకోలేదు. టిడిపి కూటమి సర్కారు ఇప్పుడైనా మేలుకోవడం అవసరం. ఇప్పటికే అన్ని నిత్యావసర సరుకులతో పాటు ధరలన్నీ పెరిగి కార్మికుల బతుకులు దుర్భరంగా మారాయి. వాస్తవ పరిస్థితి గుర్తించి వెంటనే కనీస వేతనాలు పెంచాలి. దేశ రాజధాని ప్రాంతం లోని నోయిడా పారిశ్రామిక కార్మికుల ఆందోళన గురించి ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే కనీస వేతన పెంపు ప్రకటన ఆవశ్యకత ఏమిటో పాలకులకు బోధపడుతుంది. అంతేగాక పొరుగున వున్న హర్యానా సర్కారు వేతన పెంపు ప్రకటన వెల్లడించాక ఉత్తరప్రదేశ్ లోని యోగి ప్రభుత్వం బండ రాయిలా మిన్నకుండడం కడుపు మండి వున్న కార్మికుల ఆగ్రహానికి ఆజ్యం పోసింది. కార్మికుల ఆగ్రహం కట్టలు తెంచుకున్న తీరు జ్ఞప్తికి తెచ్చుకుంటే సర్కారు పెద్దల్లో కదలిక వస్తుంది. ఈ రెండు నెలల్లో యుద్ధం పేరిట భారాలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యాన్ని పరిగణన లోకి తీసుకోవడంతో పాటు పొరుగు రాష్ట్రం ప్రకటించిన దాంట్లోని లోపాలను సవరించి తాజాగా కనీస వేతనాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి. ఆలస్యం అనర్ధ దాయకం అని గుర్తెరగాలి. లేనిపక్షంలో కార్మికుల ఆందోళనలకు లేదా వ్యక్తమయ్యే ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. నిరంతరం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లేదా పెట్టుబడుల ఆకర్షణ జపం చేస్తూ కార్పొరేట్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న పాలకులు శ్రమ జీవుల గురించి కొద్దిగానైనా పట్టించుకోరా? వెంటనే కనీస వేతన పెంపు ప్రకటన చేసి విజ్ఞత ప్రదర్శించండి.

శుభోదయ
తెలుగు దినపత్రిక
ఆదివారం - 24 -మే - 2026

# ఎండలు పెరుగుతున్న వేళ.. ఆయుష్ మంత్రిత్వ శాఖ సూచనలు..



దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ప్రమాదకర స్థాయికి చేరుతున్న నేపథ్యంలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖతోపాటు ఆరోగ్య సేవల విభాగం ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. తీవ్రమైన ఎండల ప్రభావం వల్ల డీహైడ్రేషన్, హీట్ ఎగ్జాస్టన్, కండరాల పట్టేయడం, మూర్ఛ, తీవ్రమైన పరిస్థితుల్లో హీట్‌స్ట్రోక్ వంటి ప్రాణాపాయ సమస్యలు తలెత్తే అవకాశముందని హెచ్చరించింది. ముఖ్యంగా తలనిర్బంధం, వాంతులు, తలనొప్పి, గందరగోళం, వేగంగా గుండె కొట్టుకోవడం, గాఢ పసుపు రంగు మూత్రం, అపస్మారక స్థితి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించింది. వేసవిలో దాహం వేయకపోయినా తరచూ నీరు తాగడం చాలా ముఖ్యమని సూచించింది. దాహం లేకపోవడం అంటే శరీరానికి నీరు అవసరం లేదని కాదని స్పష్టం చేసింది. శరీరాన్ని చల్లగా ఉంచేందుకు ఇంట్లో తయారు చేసే సంప్రదాయ పానీయాలను తీసుకోవాలని సూచించింది.

## లస్సీ, కొబ్బరి నీళ్లు..

చాస్, లస్సీ వంటి పానీయాలు వేసవిలో శరీరాన్ని చల్లబరచడంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపింది. ఇవి శరీరానికి తేమను అందించడమే కాకుండా జీర్ణక్రియకు కూడా సహాయపడతాయని పేర్కొంది. కొబ్బరి నీరు సహజ ఎలక్ట్రోలైట్స్‌తో నిండిన ఉత్తమ పానీయంగా పేర్కొంది. ఇది శరీరంలో కోల్పోయిన ఖనిజాలను తిరిగి భర్తీ చేయడంలో సహాయపడుతుందని తెలిపింది. నిమ్మరసం వేసవిలో అత్యంత సులభమైన, ప్రభావవంతమైన పానీయమని సూచించింది. కొద్దిగా ఉప్పు కలిపి తీసుకుంటే శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతుందని పేర్కొంది. సత్తు పానీయం కూడా వేసవిలో శక్తిని ఇచ్చే చల్లని పానీయంగా సూచించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉపయోగించే ఈ పానీయం శరీర వేడిని తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపింది. అలాగే ఆమ్ పన్నా శరీర ఉష్ణోగ్రతను తగ్గించి చెమట ద్వారా కోల్పోయిన లవణాలను భర్తీ చేస్తుందని పేర్కొంది. హీట్ ఎగ్జాస్టన్ నివారణలో ఇది ఉపయోగకరమని తెలిపింది. బేల్ శర్బత్‌ను సహజ శీతల పానీయంగా వివరించింది. ఇది శరీరానికి చల్లదనాన్ని అందించడంలో సహాయపడుతుందని పేర్కొంది.

## మజ్జిగ, పుచ్చకాయ..

ఇక దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన నన్నారి పానకం కూడా వేసవిలో ఉపయోగకరమైన పానీయమని తెలిపింది. నన్నారి సిరప్, నిమ్మరసం, సబ్జా గింజలు కలిపి తయారుచేసే ఈ పానీయం శరీరాన్ని తాజాగా ఉంచుతుందని పేర్కొంది. మజ్జిగలో ఉసిరికాయ, కరివేపాకు, అల్లం, సేంద్రీయ ఉప్పు కలిపి తయారు చేసే గూస్‌బెర్రీ బటర్‌మిల్క్ కూడా శరీరానికి చల్లదనాన్ని అందిస్తుందని సూచించింది. వేసవిలో ఎక్కువ నీటి శాతం ఉన్న పండ్లు, కూరగాయలు తీసుకోవాలని సూచించింది. పుచ్చకాయ శరీరాన్ని వెంటనే చల్లబరచడంలో సహాయపడుతుందని తెలిపింది. తర్బూజా కూడా శరీరానికి తేమను అందించే ఉత్తమ పండుగా పేర్కొంది. దోసకాయను సలాడ్, రైతా లేదా నేరుగా ఉప్పుతో తీసుకోవచ్చని, ఇది శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపింది.

## ద్రాక్ష, కూరగాయలు..

ద్రాక్షలో సహజ చక్కెరలు, నీటి శాతం అధికంగా ఉండటంతో శక్తిని నిలబెట్టడంలో ఉపయోగపడుతుందని పేర్కొంది. కొబ్బరి బొండంలోని మృదువైన తురుము కూడా శరీరానికి చల్లదనాన్ని అందించే పోషకాహారంగా సూచించింది. బూడిద గుమ్మడికాయను ఆయుర్వేదం, సిద్ధ వైద్యంలో చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా భావిస్తారని తెలిపింది. దీన్ని వంటల్లో లేదా పానీయాల రూపంలో తీసుకోవచ్చని సూచించింది. టమాటాలు, లెట్యూస్ వంటి నీటి శాతం అధికంగా ఉండే కూరగాయలను తేలికపాటి ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించింది. అలాగే తీవ్రమైన ఎండల సమయంలో మద్యం, అధిక టీ, కాఫీ, కార్బొనేటెడ్ శీతల పానీయాలు, అధిక చక్కెర కలిగిన డ్రింక్స్, ఎక్కువ నూనెతో చేసిన వంటకాలు, అధిక ప్రోటీన్ ఆహారాలను తగ్గించాలని హెచ్చరించింది. ఇవి శరీరంలో వేడిని పెంచి డీహైడ్రేషన్ సమస్యను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉందని తెలిపింది. సాంప్రదాయ భారతీయ వేసవి ఆహారాలు, పానీయాలు ప్రస్తుత కాలంలో మరింత అవసరమని ఈ మార్గదర్శకాలు స్పష్టం చేస్తున్నాయి.

# వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరిచే అద్భుతమైన పదార్థం ఇది.. కానీ జాగ్రత్తగా తీసుకోవాల్సిందే..



వేసవి కాలం కావడంతో శరీరానికి చల్లదనం ఇచ్చే ఆహారాలు, పానీయాల వినియోగం పెరుగుతోంది. శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే సంప్రదాయ పదార్థాల్లో గోండ్ కతీరా కూడా ఒకటి. సహజసిద్ధమైన ఈ గమ్‌ను చాలామంది శర్బత్‌లు, మిఠాయిలు, కూలింగ్ డ్రింక్స్‌లో ఉపయోగిస్తుంటారు. శరీరాన్ని చల్లగా ఉంచడంలో, హైడ్రేషన్ మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది. అయితే గోండ్ కతీరాను సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకోవడం చాలా ముఖ్యమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పోషకాహార నిపుణుల ప్రకారం, గోండ్ కతీరాను ఉదయం ఖాళీ కడుపుతో లేదా మధ్యాహ్నానికి ముందు సమయంలో తీసుకోవడం ఉత్తమం. ముఖ్యంగా వేసవిలో దీనిని రోజులో తొందరగా తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం ఎక్కువగా అందుతుందని చెబుతున్నారు. రాత్రి సమయంలో లేదా అధిక మోతాదులో తీసుకుంటే జీర్ణక్రియ మందగించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది భారంగా అనిపిస్తుందని పేర్కొంటున్నారు.

## సరైన విధంగా నానబెట్టాలి..


గోండ్ కతీరా నీటిలో నానిన తర్వాత జెల్‌లా మారుతుంది. ఇదే దాని చల్లదనానికి ప్రధాన కారణం. అయితే ఈ జెల్ ఆకృతి కొందరిలో జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే దీన్ని సరైన విధంగా తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. గోండ్ కతీరాను తీసుకునే ముందు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మోతాదులో రాత్రంతా నీటిలో నానబెట్టాలని సూచిస్తున్నారు. తరువాత తయారైన జెల్‌లో ఒకటి నుంచి రెండు టేబుల్ స్పూన్ల వరకు తీసుకోవచ్చు. దీన్ని తగినంత ద్రవాలతో కలిపి తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. అయితే పొడిగా నేరుగా తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే గోండ్ కతీరా అందరికీ ఒకేలా అనుకూలించదని కూడా నిపుణులు చెబుతున్నారు. కడుపు ఉబ్బరం, ఐబీఎస్, తరచుగా గ్యాస్ సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే తక్కువ బీపీ ఉన్నవారు, ఇప్పటికే అధిక ఫైబర్ ఆహారం తీసుకునేవారు, జీర్ణక్రియ నెమ్మదిగా ఉండేవారు కూడా మోతాదుపై శ్రద్ధ పెట్టాలని చెబుతున్నారు. రోజంతా తక్కువ నీరు తాగే అలవాటు ఉన్నవారికి కూడా ఇది అసౌకర్యం కలిగించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

## భారీ భోజనం తరువాత వద్దు..

అనారోగ్యం నుంచి కోలుకుంటున్నవారు లేదా ఆకలి తక్కువగా ఉన్నవారు కూడా దీన్ని జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. కొంతమంది మహిళలకు పీరియడ్స్ సమయంలో గోండ్ కతీరా తీసుకుంటే అధిక చల్లదనం కారణంగా అసౌకర్యంగా అనిపించే అవకాశం ఉంటుందని నిపుణులు వివరిస్తున్నారు. వ్యాయామానికి ముందు, భారీ భోజనం చేసిన వెంటనే లేదా మందులతో పాటు గోండ్ కతీరా తీసుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మందులు తీసుకునే సమయానికి గోండ్ కతీరా మధ్య కనీసం రెండు నుంచి మూడు గంటల గ్యాప్ ఉండాలని సూచిస్తున్నారు. సరైన మోతాదులో, సరైన సమయంలో తీసుకుంటే గోండ్ కతీరా వేసవిలో శరీరానికి చల్లదనం అందించే మంచి సహజ పదార్థంగా ఉపయోగపడుతుంది. అయితే వ్యక్తిగత జీర్ణక్రియ, నీటి వినియోగం, ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# ఉన్నత విద్యలోనూ ఏఐ

## అనుమతిస్తున్న 60% విద్యాసంస్థలు బోధనాంశాల అభివృద్ధికి వినియోగం ఈవై-పార్థనాన్-ఫిక్కీ నివేదికలో వెల్లడి



స్పెషల్ డెస్క్: ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ విస్తరిస్తున్న కృత్రిమ మేధ(ఏఐ) తాజాగా విద్యార్థుల చదువుల్లోనూ భాగమైంది. దేశంలోని 60 శాతంపైగా ఉన్నత విద్యాసంస్థలు ఏఐ సాధనాలను ఉపయోగించడానికి విద్యార్థులకు అనుమతిస్తున్నట్లు ఈవై-పార్థనాన్-ఫిక్కీ తాజా నివేదిక వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం లెర్నింగ్ మెటీరి యల్స్‌ను (బోధనాంశాలు) అభివృద్ధి చేయడానికి జనరేటివ్ ఏఐని ఇప్పటికే 53 శాతం విద్యాసంస్థలు ఉపయోగించడం ప్రారంభించాయి. దేశవ్యాప్తంగా 30 ఉన్నత విద్యాసంస్థలపై చేపట్టిన సర్వే ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. ఇందులో విశ్వవిద్యాలయాలు, కళాశాలలు బోధన, పరిపా లనలో ఏఐను ఎలా స్వీకరిస్తున్నాయో వివరించింది. 40 శాతం ఉన్నత విద్యాసంస్థలు ఏఐ-ఆధారిత ట్యూటరింగ్ సిస్టమ్స్, చాట్‌బాట్స్‌ను ఉపయోగిస్తుండగా 39 శాతం సంస్థలు అడాప్టివ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌ను వినియోగిస్తున్నాయి. అలాగే 38 శాతం కాలేజీలు ఆటోమేటెడ్ గ్రేడింగ్ కోసం ఏఐని ఉపయోగిస్తున్నాయని అధ్యయనం తెలిపింది. అయితే ప్రభుత్వాల విధివిధానాల మార్గనిర్దేశంలో ఏఐ వినియోగం జరగాలని నివేదిక సూచించింది.

## అన్ని విభాగాలలో ఏఐ..


ఉన్నత విద్యారంగంలోని అన్ని రకాల కోర్సుల్లో ఏఐ అక్షరాస్యతను పెంపొందించాలని నివేదిక ప్రతిపాదించింది. విద్యార్థులంతా ఏఐ భావనలు, నీతి, అప్లికేషన్స్‌పై ప్రాథ మిక అవగాహనను అలవర్చుకోవాలని సూచించింది. ఇందులో డిజిటల్ నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచన, డేటా వినియోగం తదితర అంశాలపై నైతిక అవగాహన కల్పించాలని నివేదిక వివరించింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) ప్రోగ్రామ్స్‌లో మెషీన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, రోబోటిక్స్ వంటి అధునాతన కంటెంట్‌ను ప్రధాన పాఠ్యాంశాల్లో ప్రవేశపెట్టడం ముఖ్యమని నివేదిక అభిప్రాయపడింది. భారతీయ గ్రాడ్యుయేట్లను కేవలం ఏఐ వినియోగదారులుగానే కాకుండా ఏఐ సృష్టికర్తలు, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నివేదిక సూచించింది.

## శిక్షణ, మౌలిక వసతులకు..

విద్యార్థుల్లో ఏఐపట్ల ఉత్సాహం అధికంగా ఉన్న ప్పటికీ ఏఐ బోధకులు ఆ స్థాయిలో లేకపోవడం సవాల్‌గా మారిందని నివేదిక పేర్కొంది. అధ్యాపకులను సన్నద్ధం చేయడం, డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం తక్షణ అవసరాలని పేర్కొంది. ఏఐ స్వీకరణను సమర్థంగా తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి విద్యాసంస్థలు అధ్యాపకులకు శిక్షణ, మౌలికవసతుల మెరుగుదల కోసం పెట్టుబడి పెట్టాలని సిఫార్సు చేసింది. ఈ అంశాలు కార్యరూపం దాలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత విజ్ఞానం, ఆవిష్కరణల్లో భారత్ ముందంజలో ఉంటుందని నివేదిక వివరించింది. ఉన్నత విద్యాసంస్థలు ఏఐ%-%ఆధారిత కార్యకలాపాల వైపు ముందుకు సాగుతున్నప్పటికీ ఆవిష్కరణలు, సమగ్రత మధ్య సమతూకం పాటించడం సవాలేనని అధ్యయన నివేదిక అభిప్రాయపడింది.

# దేశంలో భానుడి ఉగ్రరూపం.. రానున్న వారం రోజులూ తీవ్ర వడగాలులు..!

దేశంలో భానుడు తన ఉగ్రరూపం చూపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎండలు భగభగ మండుతున్నాయి. జనం ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టాలంటే భయంతో వణికిపోతున్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఇళ్లకే పరిమితం అవుతున్నారు. రానున్న వారం రోజులపాటు కూడా తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. రెండు తెలుగు రాష్ట్రాలు సహా వాయవ్య, మధ్య, తూర్పు భారత్‌లోని పలు మైదాన ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని అంచనావేసింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, రాజస్థాన్‌లలోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని ఐఎండీ వెల్లడించింది. విదర్భ, ఆంధ్రాలోని తీరప్రాంతం, యానాం, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలోనూ వడగాలులు వీచే అవకాశముందని తెలిపింది. శుక్రవారం ఉదయం దాదాపు 11 గంటల సమయానికి నమోదైన ఉష్ణోగ్రతల ప్రకారం.. ప్రపంచంలోనే 50 అత్యంత వేడి నగరాలన్నీ భారత్‌లోనే ఉన్నాయి. ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ ఈ గణాంకాలను వెల్లడించింది.తెలంగాణ సమాచారం జాబితాలోని సగం నగరాలు ఉత్తరప్రదేశ్‌లోనివే కావడం గమనార్హం. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, బీహార్, తెలంగాణ, హర్యానా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలూ ఇందులో ఉన్నాయి.



# మీ చర్మం ఆరోగ్యంగా ఉండడంతోపాటు ముఖ సౌందర్యం పెరగాలంటే.. రోజూ ఈ పండ్లను తినాలి..!



చర్మం మృదువుగా, తేమగా ఉండడంతోపాటు సురక్షితంగా ఉండాలని, కాంతివంతంగా మారి మెరవాలని చాలా మంది కోరుకుంటుంటారు. అందులో భాగంగానే చర్మ సంరక్షణకు అనేక మార్గాలను అనుసరిస్తుంటారు. కొందరు బ్యూటీ పార్లర్ చికిత్సలను తీసుకుంటారు. ఇంకా కొందరు ఇంట్లోనే పలు చిట్కాలను పాటిస్తుంటారు. అయితే చర్మ సౌందర్యం, సంరక్షణ కోసం ఆయా చికిత్సలను, చిట్కాలను పాటించడం సరైందే అయినప్పటికీ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. మనం తినే ఆహారం సరిగ్గా ఉంటేనే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మ సంరక్షణకు ఆహారం కూడా చాలా ముఖ్యమైందే అన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ఈ క్రమంలోనే పలు రకాల పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దాంతో చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఇక ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

## బెర్రీలు, సిట్రస్ ఫలాలు..

స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇవి చర్మాన్ని దృఢంగా మార్చి యవ్వనంగా ఉండేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల వల్ల ఫ్రీ ర్యాడికల్స్ తొలగిపోతాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకోవచ్చు. చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే సిట్రస్ జాతికి చెందిన నిమ్మ, నారింజ వంటి పండ్లను కూడా తింటుండాలి. ఈ పండ్లలోనూ విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఈ పండ్లను తింటుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే నల్లని మచ్చలు, మొటిమలు తొలగిపోతాయి. చర్మం సురక్షితంగా ఉంటుంది.

## బొప్పాయి పండ్లు..

బొప్పాయి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లు మన చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ఎక్స్‌ఫోలియేటింగ్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక చర్మంపై ఉండే మృతకణాలు తొలగిపోతాయి. బొప్పాయి పండ్లలో ఉండే విటమిన్లు ఎ, సి, ఇ వల్ల మొటిమలు తగ్గి చర్మం కాంతివంతంగా మారుతుంది. నల్లని మచ్చలు తొలగిపోతాయి. బొప్పాయిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల వల్ల చర్మ వాపులు తగ్గిపోతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ పండ్లను తింటున్నా కూడా చర్మానికి మేలు జరుగుతుంది. ఈ పండ్లలో పాలిఫినాల్స్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. ఈ పండ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉంటాయి. కనుక వీటిని తింటే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. ముఖ సౌందర్యం పెరుగుతుంది.

## అరటి పండ్లు..

అరటి పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది చర్మానికి కావల్సిన తేమను అందిస్తుంది. ఈ పండ్లలో విటమిన్లు ఎ, బి, ఇ అధికంగా ఉంటాయి. కనుక అరటి పండ్లను తింటే పొడి చర్మం ఉన్నవారికి మేలు జరుగుతుంది. అరటి పండ్లను ఫేస్ ప్యాక్‌గా కూడా ఉపయోగించవచ్చు. దీంతో ముఖానికి కావల్సిన తేమ, మృదుత్వం లభిస్తాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. పుచ్చకాయలు, కీరదోసలను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో నీరు అధిక మొత్తంలో ఉంటుంది. ఇది చర్మానికి కావల్సిన తేమను అందించి చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. వీటిల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపించాలంటే వీటిని తరచూ తింటుండాలి. అదేవిధంగా ద్రాక్ష పండ్లను తింటున్నా కూడా చర్మానికి మేలు జరుగుతుంది. ఈ పండ్లలో రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని సూర్య కిరణాల బారి నుంచి రక్షిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా ఆయా పండ్లను రోజూ తింటుంటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు రాకుండా యవ్వనంగా ఉంటారు.

# అల్లాన్ని నేరుగా తినలేరా..? అయితే అల్లం పాలను తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!



అల్లంను మనం నిత్యం అనేక రకాల వంటల్లో వేస్తూనే ఉంటాం. ముఖ్యంగా మసాల వంటకాల్లో అల్లాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అల్లంను వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కనుక అల్లాన్ని నేరుగా తినమని లేదా అల్లం రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే అల్లం ఘాటుగా ఉంటుంది కనుక దీన్ని కొందరు నేరుగా తినలేరు. కానీ అల్లాన్ని పాలలో వేసి మరిగించి కూడా తీసుకోవచ్చు. ఇలా తీసుకున్నా కూడా ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. అల్లం, పాలు కాంబినేషన్ చాలా శక్తివంతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమం అనేక లాభాలను అందిస్తుంది. అల్లం పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులు సైతం అవుతాయి.

## సీజనల్ వ్యాధులకు..

అల్లంలో శక్తివంతమైన కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల అల్లం పాలను సేవిస్తుంటే జీర్ణాశయ ఎంజైమ్‌లు, జీర్ణ రసాలు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అల్లంలో జింజరాల్ అనే శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కారకంగా పనిచేస్తుంది. దీని వల్ల శరీరంలోని వాపులను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు తగ్గుతాయి. ఒళ్లు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ సీజన్‌లో చాలా మందికి దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యలు వస్తుంటాయి. వాతావరణం చల్లగా ఉండడం వల్ల ఈ సమస్యలు వస్తాయి. కానీ అల్లం వల్ల ఈ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అల్లం పాలను తాగుతుంటే గొంతులో గరగర, గొంతు సమస్యలు, గొంతు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ తొలగిపోతుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.

## గుండె ఆరోగ్యానికి..

అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న కారణంగా అల్లం పాలను సేవిస్తుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారి రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వికారంగా ఉండడం, వాంతికి వచ్చినట్లు అనిపించడం, ప్రయాణాల్లో వాంతులు అవడం వంటి సమస్యలు ఉన్నవారు అల్లం పాలను తాగుతుంటే వెంటనే ఉపశమనం లభిస్తుంది. ఈ పాలను తాగడం వల్ల నిద్రలేమి సైతం తగ్గిపోతుంది. పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ నిద్రను ప్రేరేపిస్తుంది. కనుక రాత్రి పూట ఈ పాలను తాగితే ఎంతో మేలు జరుగుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. అల్లం పాలను రోజూ సేవిస్తుంటే కొలెస్ట్రాల్ లెవల్స్, బీపీ తగ్గుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మిశ్రమంలో ఉండే పొటాషియం బీపీని తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

## ఇలా తయారు చేయండి..

ఇక అల్లం పాలను చాలా సులభంగా తయారు చేయవచ్చు. అందుకు గాను ఒక పాత్రలో పాలను తీసుకుని అందులో తురిమిన అల్లం వేసి 4 నుంచి 5 నిమిషాల పాటు బాగా మరిగించాలి. అనంతరం అందులో నల్ల మిరియాల పొడి, దాల్చిన చెక్క పొడి వేయాలి. తరువాత స్టవ్ ఆర్పి పాత్రను దించుకోవాలి. అనంతరం అందులో బెల్లం పొడి వేసి బాగా కలపాలి. అవసరం అనుకుంటే అందులో డ్రై ఫ్రూట్స్ లేదా కుంకుమ పువ్వును కలుపుకోవచ్చు. దీంతో పాలు రుచిగా ఉంటాయి. ఇక అలా తయారైన అల్లం పాలను గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. అయితే అల్లంను తాజాగా ఉండేలా చూసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మరీ అతిగా మరిగించకూడదు. అవసరం అనుకుంటే యాలకుల పొడి కూడా కలుపుకోవచ్చు. ఇక పొట్టలో ఎల్లప్పుడూ అసౌకర్యంగా ఉండేవారు, విరేచనాలు అవుతున్నవారు, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడుతున్న వారు, అలర్జీలు ఉన్నవారు, గర్భిణీలు, మొటిమలు, ఇతర చర్మ సమస్యలు ఉన్నవారు ఈ పాలను తాగకూడదు.



# పక్కా ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమే

## తల్లయ్యాక తన ప్రాధాన్యతలు మారాయన్న కరీనా కపూర్

## రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానని వెల్లడి

## పక్కా ప్లానింగ్ తో పిల్లల బాధ్యతను మేనేజ్ చేశానన్న కరీనా

## తన భర్త పిల్లలను చూసుకున్నారని వెల్లడి



బాలీవుడ్ టాప్ హీరోయిన్లు దీపికా పదుకొణె, కరీనా కపూర్ ఖాన్ తల్లయ్యాక కెరీర్‌ను, పిల్లల బాధ్యతలను ఎలా బ్యాలెన్స్ చేయాలనే విషయంపై భిన్నమైన అభిప్రాయాలను పంచుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. పని గంటల పరిమితిపై దీపికా చేసిన వ్యాఖ్యలు ఒకెత్తు అయితే, ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమేనని కరీనా చెప్పడం మరో ఎత్తు. తల్లయ్యాక తన ప్రాధాన్యతలు మారాయని, రోజుకు 8 గంటలు మాత్రమే పని చేస్తానని దీపిక స్పష్టం చేశారు. కొత్తగా తల్లయిన వారికి చిత్ర పరిశ్రమ, కుటుంబం మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. అయితే, ఈ నిబంధన వల్ల భారీ ప్రాజెక్టులైన 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్, ప్రభాస్-సందీప్ వంగా 'స్పిరిట్' వంటి సినిమాల నుంచి ఆమె తప్పుకోవాల్సి వచ్చిందని వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు సినిమా మేకింగ్‌లో ఇది ఎప్పుడూ సాధ్యం కాదని విమర్శిస్తున్నారు. మరోవైపు కరీనా స్పందిస్తూ... 'ద బకింగ్‌హామ్ మర్డర్స్' షూటింగ్ కోసం లండన్‌లో 35 రోజులు ఉండాల్సి వచ్చినప్పుడు, పక్కా ప్లానింగ్‌తో పిల్లల బాధ్యతను మేనేజ్ చేశానని చెప్పారు. తను పనిలో ఉన్నప్పుడు భర్త సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో పిల్లలతో ఉండి చూసుకున్నారని, ఇద్దరూ ఒకేసారి పని కోసం బయటకు వెళ్లకూడదనే నిబంధన పెట్టుకున్నామని తెలిపారు. షూటింగ్ మధ్యలో విరామం తీసుకుని ఇండియా వచ్చి పిల్లలతో గడిపేలా చిత్ర యూనిట్ సహకరించిందని, అన్నీ ముందుగానే ప్లాన్ చేసుకుంటే ఇబ్బంది ఉండదని ఆమె అభిప్రాయపడ్డారు. మొత్తానికి, దీపికా 'పని గంటల తగ్గింపు'ను కోరుతుంటే, కరీనా మాత్రం 'పరస్పర అవగాహన, ప్లానింగ్' తో ముందుకు వెళ్లవచ్చని సూచిస్తున్నారు.


# జోరు పెంచిన నయనతార.. మరో క్రేజీ హీరోతో ఛాన్స్!





ప్రతిభతో పాటు అదృష్టం కూడా ఉంటే ఇండస్ట్రీని దశాబ్దాల పాటు ఏలేయొచ్చు అని నిరూపిస్తున్న అతి కొద్ది మంది హీరోయిన్స్ లో నయనతార ప్రథమ స్థానంలో నిలుస్తుంది. సౌత్ లేడీ సూపర్ స్టార్ గా పేరు దక్కించుకున్న ఈమె తమిళ్, మలయాళం, తెలుగు , హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఒకవైపు హీరోయిన్ పాత్రలతో మరొకవైపు ఆధ్యాత్మిక పాత్రలతో మెరిసిన నయనతార.. అటు యాక్షన్ పెర్ఫార్మెన్స్ తో కూడా అదరగొడుతున్న విషయం తెలిసిందే. ఒకవైపు హీరోయిన్గా మరొకవైపు నిర్మాతగా కూడా అడుగులు వేస్తున్న ఈమె.. ఇప్పుడు ఏకంగా టాలీవుడ్ మొదలుకొని బాలీవుడ్ వరకు సీనియర్ స్టార్ హీరోలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. విషయంలోకి వెళ్తే .. ప్రముఖ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈమె.. సరోగసి ద్వారా ఇద్దరు మగ కవల పిల్లలకు జన్మనిచ్చింది. వివాహం తర్వాత ఈమె జోరు మరింత పెరిగిందనే చెప్పాలి. ఇందులో భాగంగానే .. 2023లో షారుక్ ఖాన్ తో కలిసి 'జవాన్' సినిమా చేసి ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. అటు బాలీవుడ్ లో కూడా తన మార్కెట్ ను పెంచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ ఏడాది మెగాస్టార్ చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా చేసి ఇండస్ట్రీ హిట్ ను తన ఖాతాలో వేసుకుంది అంతేకాదు తాను పెట్టుకున్న కండిషన్స్ అన్నింటిని కూడా పక్కన పెట్టి మరీ ఈ సినిమాను ప్రమోట్ చేసి వార్తల్లో నిలిచింది నయనతార. అయితే అలాంటి ఈమె ఇప్పుడు మరో క్రేజీ హీరో సరసన నటించే అవకాశాన్ని అందుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. ఆయన ఎవరో కాదు బాలీవుడ్ స్టార్ హీరో, కండల వీరుడు సల్మాన్ ఖాన్. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఒక బడా ప్రాజెక్టులో నయనతార అవకాశం అందుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక దీనిపై త్వరలోనే అటు చిత్ర బృందం నుండి లేదా ఇటు నయనతార నుండి అధికారిక అనౌన్స్మెంట్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఏది ఏమైనా వయసు పెరుగుతున్నా కూడా నయనతార క్రేజ్ ఏమాత్రం తగ్గట్లేదు.. లేడీ సూపర్ స్టార్ అనే ట్యాగ్ కి తగ్గట్లుగానే స్టార్ హీరోల సినిమాలలో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. ఇక ఎంతోమందికి రోల్ మోడల్ గా నిలిచిన నయనతార ప్రతిభతో పాటు అదృష్టాన్ని కూడా మూటగట్టుకొని ఇండస్ట్రీలో స్టార్ హీరోలతో సమానంగా దూసుకుపోతూ ఉండడం విశేషం. ఇక నయనతార ప్రస్తుత సినిమాల విషయానికొస్తే.. ఒకవైపు స్టార్ హీరోల సినిమాలలో హీరోయిన్ గానే కాకుండా.. మరొకవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అలరిస్తోంది. అందులో భాగంగానే గతంలో వచ్చిన మూకుత్తి అమ్మన్ సినిమాకి సీక్వెల్ గా వస్తున్న మూకుత్తి అమ్మన్ 2లో నటిస్తోంది. ఈ చిత్రానికి ప్రముఖ స్టార్ డైరెక్టర్ సుందర్ సి దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో వరల్డ్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమాలో కూడా అవకాశం అందుకుంది . కన్నడ హీరో యష్ లీడ్రోల్ పోషిస్తున్న ఈ సినిమాలో ఆయనకు సోదరి పాత్రలో యాక్షన్ పర్ఫామెన్స్ తో అదరగొట్టడానికి సిద్ధమయ్యింది నయనతార. అలాగే బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్లో వస్తున్న ఎన్బికె 111 సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. ఏదిఏమైనా అటు క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఇటు హీరోయిన్ మరొకవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అలరిస్తోంది.

# రకుల్ ప్రీత్ సింగ్ వేగం అక్కడా తగ్గిందే!





-స్పైడర్- రిలీజ్ ముందు వరకూ రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ లో ఎంత బిజీగా ఉండేదో చెప్పాల్సిన పనిలేదు. వరుసగా స్టార్ హీరోల సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేది. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు తెలుగు అవకాశాలు అందుకుంది. కానీ -స్పైడర్- రిలీజ్ అనంతరం సీన్ మారింది. అప్పటి నుంచి అవకాశాలు తగ్గాయి. అలాగని పూర్తిగా అవకాశాలే లేకుండా పోలేదు. ఏదో సినిమాలో ఛాన్స్ అందుకుని టచ్ లో ఉండేది. కానీ బాలీవుడ్ లో రీలాంచ్ అయిన తర్వాత మాత్రం తెలుగు సినిమాల్ని లైట్ తీసుకుంది. ఆ సమయంలో వచ్చిన టాలీవుడ్ అవకాశాలు కూడా కాదంది. కానీ అనూహ్యంగా బాలీవుడ్ అవకాశాలతో బిజీ అయింది. ఎంతలా అంటే ఊపిరి సలపనంతగా సినిమాలు చేసింది. ఇదే సమయంలో వరుసగా కోలీవుడ్ లో కూడా అవకాశాలు ఊపందుకున్నాయి. దీంతో తమిళ, హిందీ భాషల్ని బ్యాలెన్స్ చేసి కెరీర్ ని ముందుకు తీసుకెళ్లింది. దాదాపు కెరీర్ మొత్తంలో ఇప్పటి వరకూ 18 హిందీ సినిమాలు చేసింది. -యారియాన్- బాలీవుడ్ అరంగేట్రం చేసింది. అటుపై -అయ్యారీ-, - దే దే ప్యార్ దే- లో నటించింది. ఈ సినిమా అమ్మడికి బాలీవుడ్ లో మంచి బ్రేక్ ఇచ్చింది. అనంతరం -మర్జావాన్-, -షిమ్లా మిర్చి-, -సర్దార్ కా గ్రాండ్‌సన్,- అటాక్: పార్ట్ 1-, -రన్‌వే 34-, -కట్‌పుట్లీ-, -డాక్టర్ జి,- -థాంక్ గాడ్-, -ఛత్రీవాలీ-, -ఐ లవ్ యు-, -హిందుస్థానీ 2-, - మేరే హస్బెండ్ కీ బీవీ- , -దే దే ప్యార్ దే 2- లో నటించింది. అయితే బాలీవుడ్ లో రకుల్ ప్రీత్ సింగ్ వేగం బాగా తగ్గింది. ప్రస్తుతం అమ్మడి ఖాతాలో ఒకే ఒక్క ప్రాజెక్ట్ ఉంది. -పతి పత్నీ ఔర్ వో 2- లో నటిస్తోంది. ఈ సినిమా మినహా కొత్త ప్రాజెక్టులు వేటికి అమ్మడు సైన్ చేసింది లేదు. ఈ సినిమా కూడా గత ఏడాది కమిట్ అయిన చిత్రం. కొత్త ఏడాదిలో ఎలాంటి కథలు విన్నట్లు బాలీవుడ్ లో ప్రచారం కూడా జరగలేదు. దీంతో ఉత్తరాదిన రకుల్ హవా తగ్గిందా? అన్న ప్రచారం ఊపందుకుంది. అటు భర్త జాకీ భగ్నానీ కూడా ఆర్థిక సంక్షోభంలో ఉన్న సంగతి తెలిసిందే. వరుస ఫ్లాప్ లతో పూజ ఎంటర్ టైన్ మెంట్స్ నష్టాల్లో కూరుకుపోయింది. దీంతో ఉన్న ఆస్తులు కూడా అమ్మాల్సి వచ్చింది. ఈ సమయంలో రకుల్ సినిమాలు కొంత కాలం పాటు ఫ్యామిలీకి అండగా నిలిచాయి. కానీ ఇప్పుడు ఆమెకు అవకాశాలు తగ్గడం మరింత ప్రతికూల పరిస్థితులకు దారి తీసే అవకాశం ఉంది.

# పెరగనున్న కిచెన్ బడ్జెట్..

**గ్యాస్ బండ మాత్రమే కాదు వంటనూనె ధరలు కూడా మండే అవకాశం..?**




అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం అటు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలపైన స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రపంచ మార్కెట్ల పైన దీని ప్రభావం స్పష్టంగా చూడవచ్చు. ప్రపంచంలోనే అత్యంత బిజీ ఓడరేవులైనటువంటి గల్ఫ్ దేశాలకు చెందిన పలు ఓడరేవులు మూతపడుతున్నాయి. ఇరాన్ చేస్తున్న దాడుల కారణంగా నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో భారత్ చైనా వంటి దేశాలు తీవ్రమైన ఇంధన కొరత ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం అటు ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలపైన స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రపంచ మార్కెట్ల పైన దీని ప్రభావం స్పష్టంగా చూడవచ్చు. ప్రపంచంలోనే అత్యంత బిజీ ఓడరేవులైనటువంటి గల్ఫ్ దేశాలకు చెందిన పలు ఓడరేవులు మూతపడుతున్నాయి. ఇరాన్ చేస్తున్న దాడుల కారణంగా నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో భారత్ చైనా వంటి దేశాలు తీవ్రమైన ఇంధన కొరత ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు అరేబియా సముద్రంలో అత్యంత కీలకమైనటువంటి సముద్ర మార్గాల్లో తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న నేపథ్యంలో నౌకలు నడవడం లేదు. . దీంతో తాజాగా ప్రపంచ సరఫరా వాణిజ్యం పైన దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే వంట గ్యాస్ ధరలు భారీగా పెరిగిపోయాయి. దీనికి తోడు ఇప్పుడు వంట నూనెల ధరలు కూడా సామాన్యులకు షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఇరాన్ అమెరికా యుద్ధ ప్రభావంతో ప్రపంచ సరుకు రవాణా వ్యవస్థలు తీవ్ర అంతరాయానికి గురవుతున్నాయి. దీనివల్ల భారత్ దిగుమతి చేసుకునే అనేక వస్తువులు తీవ్ర అంతరాయానికి గురవుతున్నాయి. ఇందులో వంటనూనెను ప్రత్యేకంగా చెప్పవచ్చు. మనదేశంలో సన్ ఫ్లవర్ నూనె ఎక్కువగా మధ్య ఆసియా, ఉక్రెయిన్, తూర్పు యూరప్ దేశాల నుంచి ఎక్కువగా దిగుమతి అవుతుంది. ముఖ్యంగా అరేబియా సముద్రం ద్వారా మాత్రమే ఈ సరుకు రవాణా ఎక్కువగా జరుగుతుంది. తాజా యుద్ధ వాతావరణం నేపథ్యంలో నౌకలు తిరిగే మార్గాలు మూసివేశారు. ఫలితంగా వంటనూనెల ధరలు దేశీయ మార్కెట్లో భారీగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వంట నూనెల్లో ఎక్కువగా వాడేది సన్ ఫ్లవర్ నూనె దీ ని ధర ప్రస్తుతం గడచిన వారంలో 20 రూపాయలు పెరిగింది. ప్రస్తుతం సన్ ఫ్లవర్ నూనె ధర 150 రూపాయల నుంచి 170 రూపాయలకు చేరుకుంది. అదే స వ ు య ం లో పామాయిల్ ధర కూడా ఒక లీటర్ పైన 20 రూపాయలు పెరిగింది. రాబోయే రోజుల్లో వంట నూనెల ధరలు మరింత పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వంట నూనెలు ఎక్కువగా విదేశాల నుంచి దిగుమతి అవుతున్న నేపథ్యంలో ఈ పరిస్థితి తలెత్తింది అని చెప్పవచ్చు. మన దేశం నుంచి ఎక్కువగా గల్ఫ్ దేశాలకు ఎగుమతి అయ్యే వస్తువుల విషయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఎక్కువగా గల్ఫ్ దేశాలకు ఎగుమతి అయ్యే ఆహార వస్తువులు భారతదేశానికి చెందిన ప్రముఖ నౌకాశ్రయాలలో నిలిచిపోయాయి, దీని ప్రత్యక్ష ప్రభావం అటు మాంసం పరిశ్రమ, వ్యవసాయ ఉత్పత్తులు, పౌల్ట్రీ పరిశ్రమ, అలాగే పలు ఇంజనీరింగ్ పరికరాలు, ఎలక్ట్రానిక్స్, వస్త్ర పరిశ్రమ పైన నేరుగా ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. మన దేశానికి చెందిన ఫార్మా రంగానికి కూడా గల్ఫ్ దేశాలు అతిపెద్ద మార్కెట్ అని చెప్పవచ్చు. ఇరాన్ అమెరికా యుద్ధం కారణంగా దీని ప్రభావం స్పష్టంగా ఫార్మా రంగం పైన కూడా కనిపిస్తోంది.

# జక్కన్న 'వారణాసి'..

## ఫస్ట్ ఇండియన్ మూవీ అవుతుందా?




దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి, టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న వారణాసి మూవీపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ చరిత్రలో నెవ్వర్ బిఫోర్ అనేలా సినిమా రూపొందుతుందని తెలుస్తోంది. తాజాగా వారణాసి.. ఓ విషయంలో ఫస్ట్ ఇండియన్ మూవీగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. నిజానికి వారణాసిపై మంచి అంచనాలు నెలకొనగా.. థియేట్రికల్ రైట్స్ కు భారీ డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది సినిమా రిలీజ్ కానుండగా.. ఇప్పటి నుంచే పెద్ద ఎత్తున ఆఫర్స్ వస్తున్నాయని సమాచారం. ఓవర్సీస్ రైట్స్ కోసం ఒక ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ దాదాపు రూ.160 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ాశ్రీంశీ అందులో నిజమెంతో తెలియదు కానీ.. నెట్టింట ప్రచారం మాత్రం జరుగుతోంది. ఒకవేళ ఆ డీల్ ఖరారైతే, ఓవర్సీస్ రైట్స్ రూపంలోనే అంత భారీ మొత్తాన్ని అందుకున్న తొలి భారతీయ సినిమాగా వారణాసి రికార్డు సృష్టించే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో ఇంకా ఓవర్సీస్ రైట్స్ ఆఫర్ పై వారణాసి మేకర్స్ డిసైడ్ అవ్వలేదని వార్తలు వస్తున్నాయి. నిజానికి ఒక సినిమాపై ఆసక్తి పెరగడానికి ట్రైలర్ లేదా టీజర్ కారణమవుతుంది. కానీ వారణాసి విషయంలో మాత్రం టైటిల్ గ్లింప్స్ విడుదలతోనే భారీ చర్చ మొదలైంది. దర్శకుడు రాజమౌళి తన ప్రత్యేక శైలిలో కథ రేంజ్ తో పాటు సినిమా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ గ్లింప్స్ ను రూపొందించడంతో ప్రేక్షకుల్లో ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ఓవర్సీస్ భారీ ఆఫర్ కు ఆ గ్లింప్సే కారణమని చెప్పాలి. ఇక సినిమా విషయానికొస్తే.. ఫాంటసీ మైథలాజికల్ జోనర్ లో తెరకెక్కుతున్న మూవీలో మహేష్ బాబు భిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారు.



ముఖ్యంగా ఆయన రాముడి రూపంలో కనిపించే సన్నివేశాలు సినిమాలో కీలకంగా ఉంటాయని ప్రచారం జరుగుతోంది. ఇది మహేష్ కెరీర్ లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్ అని చెప్పాలి. ఆయనతోపాటు బాలీవుడ్ స్టార్ హీరో ప్రియాంక చోప్రా కీలక పాత్ర పోషిస్తున్నారు. మందాకినిగా కనిపించనున్నారు. మాలీవుడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ విలన్ కుంభ పాత్రలో నటిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ పై కేఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. కథ, విజువల్స్, యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ ఇంటర్నేషనల్ లెవెల్ లో ఉండేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వారణాసి చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని నిర్మాతలు టార్గెట్ పెట్టుకున్నారు. ముఖ్యంగా 120కి పైగా దేశాల్లో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .